


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 177 • పేజీలు : 8 • బుధవారం 20 మార్చి 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati






## బాబు బెయిల్ రద్దుపై
# విచారణ

◆ ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసు...
◆ ఏప్రిల్ 16కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు
◆ ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తాం
◆ 16న పూర్తి స్థాయిలో విచారణ చేస్తాం..

**న్యూఢిల్లీ,మార్చి 19 :** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వచ్చే నెలకు సుప్రీం కోర్టు వాయిదా వేసింది. ఏప్రిల్ 16వ తేదీన ఈ పిటిషన్‌పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం పేర్కొంది. చంద్రబాబు కుటుంబం ఒక డైరీ పెట్టి... అందులో అధికారుల పేర్లు నమోదు చేస్తున్నట్లు మిగతా 7లో

◆ 25 గ్యారంటీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో..
◆ సామాజిక, ఆర్థిక అంశాలతోపాటు కులాల ఆధారంగా జన గణన
◆ రాజ్యాంగ సవరణ ఆధారంగా ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు ప్రస్తుతమున్న 50 శాతం గరిష్ట పరిమితి తొలగింపు
◆ జనాభాకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కోసం స్పెషల్ బడ్జెట్
◆ గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను షెడ్యూల్డ్ ఏరియాగా గుర్తింపు
◆ పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు.
◆ రైతులు లబ్ధి పొందేలా సుస్థిర ఎగుమతి దిగుమతి విధానం
◆ 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
◆ యువతకు ఏడాది అప్రెంటిస్ షిప్ - ఏడాదికి లక్ష రూపాయలు



## మేనిఫెస్టోకు కాంగ్రెస్
# ఆమోదం

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,మార్చి 19 :** రానున్న లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. మూడున్నర గంటలకుపైగా ఈ సమావేశంలో మేనిఫెస్టోపై చర్చించారు.మొత్తం 25 గ్యారంటీల అమలుకు సీడబ్ల్యూసీ ఆమోదం తెలిపింది. 'పాంచ్ న్యాయ్' పేరుతో అయిదు అంశాలతో మొత్తం 25 గ్యారంటీల మేనిఫెస్టోను ఖరారు చేశారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు కీలక నేతలు హాజరయ్యారు. తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు మిగతా 7లో

## మహిళలకు అండగా
# ఉంటాం

◆ హిందూశక్తిని నాశనం చేసే కుట్ర
◆ ఇండియా కూటమి తీరుపై మండిపడ్డ మోదీ
◆ సేలం బిజెపి సభలో కూటమి నేతలపై ఆగ్రహం






**సేలం,మార్చి 19 :** శక్తికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ప్రతి పక్ష ఇండియా కూటమి మొత్తానికి ఆపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం తీవ్ర స్థాయిలో మిగతా 7లో

## ఢిల్లీ మద్యం కేసులో వందకోట్లు..

**- ఈడి ప్రకటనపై ఆప్ తీవ్ర అభ్యంతరం**

**న్యూఢిల్లీ,మార్చి 19 :** దిల్లీ మద్యం విధానంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విడుదల చేసిన పత్రికా ప్రకటనపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లోక్‌సభ ఎన్నికల ముందు తమ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తోందని మిగతా 7లో

## సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష వాయిదా




**న్యూఢిల్లీ,మార్చి 19 :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష వాయిదా పడింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రిలిమ్స్ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు యూపీఎస్సీ ప్రకటించింది.ముందుగా వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం మే 26న జరగాల్సిన రాతపరీక్షను.. జూన్ 16వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొంది. ఈ మిగతా 7లో

## 2026 నాటికి తొలి బుల్లెట్ రైలు

**- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**



**న్యూఢిల్లీ,మార్చి 19 :** అహ్మదాబాద్-ముంబయి మధ్య 2026 నాటికి దేశంలోనే తొలి బుల్లెట్ రైలు సర్వీసును ప్రారంభిస్తామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. రైజింగ్ భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. భారతదేశపు మొదటి బుల్లెట్ రైలు 2026లో సిద్ధంగా ఉంటుందని కేంద్ర మంత్రి మిగతా 7లో

## ఎన్నికల కోడ్
# ఉల్లంఘన..



◆ సిఎం ఫోటోలు తొలగించాల్సిందే..
◆ ఏపీలో ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదు
◆ మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్

7లో

## అధికారం పోయేముందు
# హత్యా రాజకీయాలు

◆ ఎన్నికల సంఘం వెంటనే జోక్యం చేసుకోవాలి
◆ శాంతి భద్రతలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే దృష్టి పెట్టాలి
◆ వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారు..
◆ టీడీపీ అధినేత చంద్రబాబు



**అమరావతి, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఎలక్షన్ కమిషన్ తక్షణమే దృష్టి పెట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కోరారు. మరో 50 రోజుల్లో మిగతా 7లో



## 27 నుంచి జగన్
# బస్సు యాత్ర

◆ మేమంతా సిద్ధం పేరుతో యాత్ర
◆ ఇడుపులపాయ నుంచి ప్రారంభం
◆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

7లో

## లక్ష ఓట్ల మెజార్టీతో
# గెలుస్తా..

◆ పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైంది
◆ నన్ను అసెంబ్లీకి పంపిస్తామనే హామీ చాలా మంది ఇచ్చారు..
◆ ఇకపై పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటా..
◆ జనసేన అధినేత పవన్



**అమరావతి, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు.. మిగతా 7లో

## ఉపరితల ద్రోణి
# ప్రభావం..



◆ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మేఘావృతం
◆ పలుచోట్ల అకాల వర్షాలకు అవకాశం
◆ రాయలసీమలో పొడిగా వాతావరణం

**అమరావతి, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఒకటి కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ద్రోణిదక్షిణ తమిళనాడు మిగతా 7లో



## తెలంగాణ గవర్నర్‌గా
# రాధాకృష్ణ

◆ జార్ఖండ్ గవర్నర్‌కు అదనంగా తెలంగాణ బాధ్యతలు
◆ నేడు బాధ్యతలు స్వీకరించనున్న సీపీ రాధాకృష్ణ

**హైదరాబాద్, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ కొత్త గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు మిగతా 7లో

## వైసిపి మేనిఫెస్టోపై
# కసరత్తు..

◆ గతం కన్నా భిన్నంగా రూపకల్పన
◆ వాయిదా పడిన మేనిఫెస్టో ప్రకటన
◆ వైసీపీ మేనిఫెస్టోపై రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి



**అమరావతి, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** 2019 మేనిఫెస్టోను 99శాతం అమలు చేశామంటున్న వైసీపీ 2024 ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేస్తోంది. జగన్ చెప్పాడంటే చేస్తాడంతే నినాదంతో మేనిఫెస్టో రూపకల్పన చేస్తోంది. ఈసారి కూడా రైతులు, కార్మికులు, మహిళలు, మిగతా 7లో

## కాంగ్రెస్‌లోకి వైసిపి
# ఎమ్మెల్యే



◆ టిక్కెట్ దక్కక పోవడంతో ఆర్థర్ కాంగ్రెస్‌లో చేరిక
◆ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించిన షర్మిల
◆ ఇటీవల ప్రకటించిన వైసిపి జాబితాలో ఆర్థర్‌కు మొండిచెయ్యి..

**నందికొట్కూరు, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** నంద్యాల జిల్లా నందికొట్కూరు వైసిపి ఎమ్మెల్యే టి.ఆర్థర్ మంగళవారం పీసీసీ మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# అనుసంధానం జరిగేనా?

నదుల అనుసంధానం గురించి ఆ మధ్య కేంద్రం ప్రకటించింది. మహానది, గోదావరి, కృష్ణ, పెన్నా,కావేరి నదులను ఆ జాబితాలో చేర్చింది. ఈ దిశగా అడుగులు వేయడం ఆరం భించింది. అందులో భాగంగా గత ఫిబ్రవరిలో దిల్లీలోని శ్రమశక్తి భవన్ లో కేంద్ర జలశక్తి శాఖ ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేసింది. జాతీయ నీటి అభివృద్ధి సంస్థ (ఎన్ డబ్లూ డి ఏ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలు,కర్ణాటక,తమిళనాడు, పుదుచ్చేరి అధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. మొదటగా ప్రకటించినప్పుడుపై ఐదు నదులను ప్రస్తావించింది. కానీ ఆ సమావేశంలో గోదావరి – కావేరి నదుల అనుసంధానం మాత్రమే చర్చలోకి వచ్చింది. దానిని ప్రాధమిక సమావేశంగానే అప్పుడు అందరూ చూశారు. సంబంధిత రాష్ట్రాల అభిప్రాయాలను తెలుసుకోవడమే ప్రధానంగా ఆ సమావేశం ముగిసింది. నదుల అనుసంధానం పట్ల అన్ని రాష్ట్రాలు సుముఖంగానే ఉన్నప్పటికీ, ఆలోచనలు వేరు వేరుగా ఉన్నాయి. కేంద్రం – రాష్ట్రాల మధ్య నిధుల కేటాయింపు,అనుసంధానానికి అవసరమైన భూసేకరణ, ఏ ప్రాజెక్టు నుంచి ఏ ప్రాజెక్టుకు అనుసంధానం చేయవచ్చు,ఇంకేమైనా ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయా? అనే వాటిపై చర్చ ఇప్పటికే జరిగింది. బహుశా! తదుపరి సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉందని తెలుస్తోందని ఆశించాం. కానీ ఆ దిశగా ఎటువంటి పురోభివృద్ధి జరుగలేదు. ముందుగా, రాష్ట్రాల మధ్య ఐకమత్యం కుదరడం,కేంద్ర– రాష్ట్రాల మధ్య సమతుల్యతను సాధించడం కీలకం. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య విభజన అంశాలు ఒక కొలిక్కి రాలేదు. 'నీరు –నిధులు –నియామకాలు' ఆశించిన మేరకు, రావాల్సిన మేరకు ఆచరణకు నోచుకోలేదు. గోదావరిలో నీటి లభ్యత ఎంత మేరకు ఉంటుంది, ట్రిబ్యునల్స్ కేటాయించిన నీరు కాకుండా అదనపు జలాలు ఎంత మేరకు ఉంటాయి,వాటిని ఏ మేరకు ఉపయోగించుకోవచ్చనే వాటిపై కేంద్ర ప్రభుత్వ వైఖరిలో స్పష్టత రావాల్సివుంది. గోదావరి మిగులు జలాలను తరలించడం పట్ల తమకు ఎటువంటి అభ్యంతరం లేదని గత సమావేశాల్లో తెలంగాణ అధికారులు చెప్పినట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్టును ప్రాతిపదికగా తీసుకొని అక్కడ నుంచే గోదావరి– కావేరి అనుసంధానం ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ అధికారులు తమ వైఖరిని స్పష్టం చేశారు. గోదావరి మిగుల జలాలను తరలించడం విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదని ఆంధ్రప్రదేశ్ స్పష్టం చేసినట్లు సమాచారం. తమకు నేరుగా జరిగే లబ్ధి ఎంతవరకూ ఉంటుంది,నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎలాంటి ఉపయోగం ఉంటుందనే వాటిపై కర్ణాటక స్పష్టతను కోరుకుంటోంది. ఐదు రాష్ట్రాలు వెల్లడించిన అభిప్రాయాలను క్రోడీకరించి, తదుపరి చేపట్టే సమావేశాల్లో గోదావరి –కావేరి అనుసంధానంపై డిపిఆర్ లో మార్పులు, కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. నదుల అనుసంధానం అనేది గొప్ప ప్రాజెక్టు. పాత వివాదాలకు ముగింపు పలుకుతూ,కొత్త వివాదాలను సృష్టించుకోకుండా,రాజకీయాలకు అతీతంగా, సర్వప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని,అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వం కలిసి ముందుకు వెళితే? దేశ సౌభాగ్యం మరింత పెరుగుతుంది. దక్షిణాదిలో గోదావరి, కావేరి చాలా ముఖ్యమైన నదులు. అనుసంధానం అంతే కీలకమైంది. నీటి లభ్యత మొదలు వినియోగం వరకూ రాష్ట్రాలు ఎటువంటి సందేహాలు,అభ్యంతరాలను వ్యక్తం చేస్తాయో? అనే భయాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. గతంలో చెలరేగిన వివాదాలు,యుద్ధాలే ఈ భయాలకు తార్కాణంగా వారు చెబుతున్నారు. జాతీయ ప్రాజెక్టులు చేపట్టడానికి సంబంధించిన విషయంలో కేంద్రం తాజాగా కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. నిర్మాణ వ్యయంలో కేవలం 60శాతం మాత్రమే కేంద్రం ఇవ్వనుంది. 40 శాతం రాష్ట్రాలు భరించాల్సి వస్తోంది. గతంలో ఈ నిష్పత్తి 90%–10% గా ఉండేది. ఇటువంటి పరిస్థితుల్లో అనుసంధానం ప్రాజెక్టులు ముందుకు వెళ్లాలంటే ఎన్ని దశాబ్దాలు పడుతుందో? అనే సందేహాలను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాలకు,అందునా ఆంధ్రప్రదేశ్ కు ఉన్న ఆర్థిక పరిపుష్టి చాలా తక్కువ. కేంద్రం పెద్ద స్థాయిలో సహకరిస్తే తప్ప ఏ నీటి ప్రాజెక్టు ముందుకు వెళ్ళలేదు. ఇటువంటి అనేక ఇబ్బందులకు,సమస్యలకు ముందుగా పరిష్కారం లభించాలి. ఆ దిశగా కేంద్రం– రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సాగాలి. నదుల అనుసంధానం అనే బృహత్ సంకల్పం సత్వరమే ఆచారణాత్మకం కావాలని ఆకాంక్షిద్దాం. మొన్న తెలంగాణ ఎన్నికల సమయంలో నాగార్జున సాగర్ వద్ద రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిన యుద్ధం,కేంద్ర ప్రభుత్వ జోక్యం,అందులోని రాజకీయాలుతలచుకుంటే కంపరమేస్తోంది. నదుల అనుసంధానం ఎంత ముఖ్యమో, రాష్ట్రాల మధ్యనదీ జలాల పంపిణీ అంతకంటే ముఖ్యం.

# నిష్కళంక దేశభక్తుడు, పాత్రికేయుడు

# మద్దూరి అన్నపూర్ణయ్య



విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజుతో కలిసి చదువుకున్నారు. నేతాజీ, గాంధీజీ, జయప్రకాష్ లాంటి వారితో సన్నిహితంగా మెలిగేవారు. నిష్కళంక దేశభక్తునిగా గుర్తింపు పొందారు. నాలుగు మాసపత్రికలకు సంపాదకత్వం వహించారు. 14 ఏళ్ళు జైలు జీవితం గడిపారు. ఆయన జైలులో వున్న కాలంలో భార్య గర్భ దారిద్ర్యంలో మగ్గిపోయింది. భర్తకు లేఖ రాయటానికి మూడు కానులు దొరక్క చాల ఇబ్బంది పడింది. అవసాన దశలో దుర్భర దారిద్ర్యం అనుభవించారు ఆ దంపతులు. బి.ఎ. పరిక్ష రాయకుండా స్వాతంత్ర్య సమరంలోకి దూకి వీరుడనిపించుకున్నా, నిజజీవితంలో ధీరునిగా మిగిలారు మద్దూరి అన్నపూర్ణయ్య. మద్దూరి అన్నపూర్ణయ్య 1899 మార్చి 20న జన్మించారు. తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం తాలూకా, కొమరగిరి (కొత్తపాలెం) గ్రామంలో జన్మించారు. తల్లి రాజమ్మ, తండ్రి జయ రామయ్య. సామాన్య కుటుంబం. విద్యాభ్యాసం సోదరుడు దీక్షితుల వద్ద జరిగింది. అన్నపూర్ణయ్య ప్రాథమిక విద్య కొమరగిరిలో పూర్తి చేశారు. హైస్కూలు విద్య, ఇంటర్‌లు పిఠాపురంలో చదివారు. హైస్కూలు చదివే రోజుల్లో మన్యం విప్లవవీరునిగా గుర్తింపు పొందిన అల్లూరి సీతారామరాజు అన్నపూర్ణయ్యకు సహచరుడు. అటు తర్వాత బ్రహ్మజోశ్యుల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో విప్లవ, స్వాతంత్ర్య బీజాలు నాటుకున్నాయి. కాకినాడలో బి.ఎ. పూర్తి చేసిన సమయంలో దుగ్గిరాల గోపాలకృష్ణయ్యతో పరిచయం పెరిగింది. ఆంధ్ర యువజన స్వరాజ్య మహాసభను దుగ్గిరాల నిర్వహించేవారు. దాని తరఫున "కాంగ్రెసు" అనే పత్రికను ప్రారంభించి సంపాదకత్వం బాధ్యతలు అన్నపూర్ణయ్య చేపట్టారు. 1922 మార్చి 22న ప్రారంభమైన ఆ పత్రిక ప్రారంభంలో 'సైక్లో స్టైల్' పత్రికగా కొనసాగేది. తర్వాత రాయల్ సైజులో 14 పుటలతో వెలువడేది. దీనిలో ప్రచురితమైన ఒక వ్యాసం ఆంగ్ల ప్రభుత్వాన్ని కదిలించింది, కుదిపేసింది. ఫలితంగా అన్నపూర్ణయ్యను అరెస్టు చేయగా, 18 నెలలు జైలు శిక్ష విధించింది న్యాయస్థానం. విడుదలయ్యాక ఆ పత్రికలో భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ గాథలు, విప్లవవీరుల త్యాగ కథనాలు, అల్లూరి సీతారామరాజు నడిపిన మన్యం వీరుల కథనాలను 1926 నుంచి 1929 వరకూ క్రమం తప్పకుండా ప్రచురించారు. కాంగ్రెసు పత్రిక ఉపసంపాదకునిగా పనిచేస్తున్న రామచంద్రుని వెంకటప్ప 'చిచ్చర పిడుగు' అనే ఏకాంకిక రాయగా, దాన్ని ప్రచురించగా మళ్ళీ దేశద్రోహ నేరం అంటగట్టి రెండున్నరేళ్ళ జైలులో వుంచారు. జైలు ుండి విడుదలయ్యాక కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరారు. సామ్యవాద వ్యాప్తికి కృషి సల్పారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో సుభాష్ చంద్రబోస్ నాయకత్వాన ఏర్పడిన ఫార్వర్డు బ్లాకులో చేరారు. ప్రభుత్వం నాలుగేళ్ళు నిర్బంధించింది. విడుదలైన అనంతరం 'నవశక్తి' పత్రికను నడిపారు. మద్రాసు శాసనసభకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత మెహర్ బాబా భక్తుల అవసరార్థం, వారి సందేశాల వ్యాప్తి కొరకు 'వెలుగు' అనే పత్రికను నడిపారు. ఆ కాలంలో తన భార్య పిల్లల భారం భగవంతునిపై వేసేశారు. కాలాన్ని ఖడ్గంగా మార్చి పత్రికలు నిర్వహించి, ఆ కాలంలో నిస్వార్థ పాత్రికేయునిగా గుర్తింపు పొందారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధిస్తే కులం, గిలం అనే పదాలు కొట్టుకుపోతాయి. ప్రతివారు స్వతంత్రంగా బ్రతికే స్వేచ్ఛ లభిస్తుంది అని కలలు గన్న అన్నపూర్ణయ్య, అల్లూరి, నేతాజీ వంటి నాయకులతో భుజం భుజం కలిపి తిరిగినట్లు చరిత్ర చెపుతోంది. టంగుటూరి ప్రకాశం, పి.వి.జి. రాజు, పుచ్చలపల్లి సుందరయ్య, యన్.జి. రంగా వంటి వారితో కలిసి నడిచారు. 1940 నాటికి ఎనిమిదేండ్లు జైలు శిక్ష అనుభవించారు. 1940 ఏప్రిల్‌లో రాజమండ్రిలో బహిరంగసభ నిర్వహిస్తున్న కారణంగా పోలీసులు అరెస్టు చేశారు. 1945 వరకూ డిటెన్యూగా నిర్బంధించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే సందర్భాన్ని పురస్కరించుకొని ఆగస్టు 15న "జై భారత్" పత్రికను ప్రారంభించారు. సోషలిస్టు సిద్ధాంతాలను ఆ పత్రిక ప్రచారం చేసింది. 'అమృతారావు' అనే కలం పేరుతో రాసిన "కలం చిందులు" ప్రజానీకాన్ని అమితంగా ఆకట్టుకుంది. పత్రికా నిర్వాహకునిగా అరెస్టు చేయబడి, 14 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర్యం సాధించాలని అన్నపూర్ణయ్య అహర్నిశలు శ్రమిస్తూ, అరెస్టవుతూ జైలు జీవితం గడుపుతూంటే ఇంటి వద్ద భార్య కటిక దారిద్ర్యం అనుభవించింది. భర్త తనకు ఉత్తరాలు రాసే అవకాశం వుండదు. జైలు నిబంధనలకు విరుద్ధమని పోలీసులు అడ్డు చెప్పేవారు. భార్య ఇంటి దగ్గర నుంచి భర్తకు ఉత్తరం రాయటానికి ఆమె వద్ద మూడు కానులు (ఇప్పటి ఐదు పైసలకు సమానం) ఉండేవి కావు. అప్పుడు పోస్ట్ కార్డు ధర మూడు కానుకలు మాత్రమే. భార్య దగ్గర నుంచి కార్డు వస్తే అన్నపూర్ణయ్య పరమానంద భరితులయ్యేవాడు. అలాంటి ఆర్థిక దుస్థితిలో కొనసాగుతూ, ఆ మహాసాధ్వి కుమార్తె పెండ్లి చేసి కాలం చేసింది. భార్య మరణవార్త విన్న అన్నపూర్ణయ్య దుఃఖసాగరంలో మునిగి, జైలు సిబ్బంది చేత కూడా కంటతడి పెట్టించారట. ఆ దుఃఖాన్ని దిగమింగుకుంటూ కలం కదిలించి "చేత కాసు లేదు– చెరసాలలో భర్త/పిల్ల పెళ్లి కూడా పెనిమిటి లేకనే/చేయవలసి వచ్చె నీలవేణి" అంటూ శోకాన్ని కవిత్వంగా మార్చుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక 'జయ భారత్' పత్రికను ప్రారంభించినా జీవితానికి ఒడిదుడుకులు తప్పలేదు. జీవితాన్ని, కుటుంబాన్ని స్వాతంత్ర్య సమరంలో సమిధల్లా వెచ్చించినా, రాష్ట్రానికి తొలి సార్వత్రిక ఎన్నికలు (1952) జరిగే నాటికి అధిష్టానం వద్ద గుర్తింపు లేకుండా పోయింది. స్వతంత్ర భారతదేశ రాజకీయాలకు పనికిరాని వాడిగా రాజకీయ పార్టీలు పరిగణించాయి. అయినా 1952లో రాజమండ్రి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయటం, ఓటమి పాలుకావటం జరిగాయి. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అనేక అపూర్వ త్యాగాలు చేసిన అన్నపూర్ణయ్యకు 1953 ఉపఎన్నికల నాటికి గుర్తింపే లేకుండాపోయింది. శేష జీవితం కూడా అలా గడపటం ఇష్టం లేక 1953 డిసెంబరు 2న రాజకీయ సన్యాసం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, పాత్రికేయునిగా, ఆంధ్ర నేతాజీగా కీర్తింపబడిన అన్నపూర్ణయ్య 1954 సెప్టెంబరు 10న అంతకు ముందే కాలం చేసిన భార్యను కలుసుకునేందుకు వెళ్ళిపోయారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# మీరాబాయి..



హిందూ ఆధ్యాత్మిక కవయిత్రి, గాయకురాలు, శ్రీకృష్ణుని భక్తురాలు. 16వ శతాబ్ధకాలంలో ఉత్తర భారతదేశ హిందూ సాంప్రదాయంలో పేరొందిన భక్తురాలుగా తన జీవితాన్ని సాగించింది. సామాజికంగా, కుటుంబపరంగా తాను నిర్లక్ష్యానికి గురవ్వడం వల్ల శ్రీకృష్ణుడి పట్ల భక్తిని పెంచుకొని కృష్ణుడిని తన భర్తగా భావించిందని, ఇందుకోసం ఆమె తన అత్తమామలచే హింసించబడిందని మీరాబాయి గురించి అనేక కథలు చెప్పబడుతున్నాయి. జానపద కథలు, హాజియోగ్రాఫిక్ ఇతిహాసాలలో మీరాబాయి జీవితం గురించి పలు రకాలుగా ప్రస్తావించబడింది. భారతీయ సంప్రదాయంలో కృష్ణుడిని స్తుతిస్తూ రాయబడిన మిలియన్ల భక్తి కవితలు మీరాబాయి రాసిందని అనుకోగా, వాటిల్లో కొన్ని వందల కవితలను మాత్రమే ఆమె రాసిందని పండితులచే ప్రామాణీకరించబడింది. తొలి వ్రాతపూర్వక రికార్డుల ప్రకారం ఆయా కవితల్లో రెండు కవితలు మినహా చాలావరకు 18వ శతాబ్దంలో రాయబడినవని తెలుస్తుంది. ఈ కవితలను భజనలు అని పిలుస్తారు, ఇవి భారతదేశం అంతటా ప్రాచుర్యం పొందాయి. చిత్తోర్‌ఘర్ కోట వంటి హిందూ దేవాలయాలు మీరాబాయి జ్ఞాపకార్థంగా ఆమెకు అంకితం చేయబడ్డాయి. మీరాబాయి 1498లో రాజస్థాన్, జోధ్‌పూర్ జిల్లా, కుర్కి గ్రామంలోని రాజ్‌పుత్ రాజ కుటుంబంలో జన్మించింది. మీరా గురించి ప్రామాణికమైన రికార్డులు అందుబాటులో లేవు. లభించిన ఆధారాలతో చరిత్రకారులు మీరా జీవిత చరిత్రను రాశారు. 1516లో మీరాకు ఇష్టంలేకుండా మేవాడ్ యువరాజు భోజ్‌రాజ్‌తో వివాహం జరిగింది. 1518లో ఢిల్లీ సుల్తానేట్‌లో జరుగుతున్న హిందూ–ముస్లిం యుద్ధంలో గాయాలతో బయటపడిన మీరాబాయి భర్త భోజ్‌రాజ్ 1521లో జరిగిన యుద్ధంలో మరణించాడు. భారత ఉపఖండంలో మొఘల్ సామ్రాజ్యం స్థాపించిన బాబర్ కు చెందిన ఇస్లామిక్ సైన్యంతో జరిగిన యుద్ధంలో మీరాబాయి భర్త భోజ్‌రాజ్, తర్వాత కొన్ని సంవత్సరాలకు ఆమె తండ్రి, ఆమె బావ ఇద్దరూ చంపబడ్డారు. మీరాబాయి బావ మరణం తరువాత మేవాడ్‌కు విక్రమ్ సింగ్ రాజయ్యాడు. మీరాబాయి అత్తమామలు ఆమెను చంపడంకోసం చాలాసార్లు ఉరితీయడానికి ప్రయత్నించారని, మీరాకు ఒక గ్లాసు విషం, పువ్వులకు బదులుగా పాముతో ఉన్న బుట్టను పంపించారని చరిత్రకారులు తమ పరిశోధనలో పేర్కొన్నారు. పాము కృష్ణ విగ్రహం (పువ్వుల దండ)గా మారడంతో ఆమెకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని హాజియోగ్రాఫిక్ ఇతిహాసాలలో చెప్పబడింది. తనను తాను మునిగిపోమని విక్రమ్ సింగ్ కోరగా మీరాబాయి నీటిలో మునగగా, ఆమె నీటిలో మనగకుండా పైకి తేలిందని మరికొన్ని ఇతిహాసాలలో రాయబడింది. మొఘల్ చక్రవర్తి అక్బర్, మీరాబాయిని చూడడానికి తాన్‌సేన్ తో వచ్చి ఆమెకు ఒక ముత్యాల హారాన్ని సమర్పించాడని మరొక చోట రాయబడింది. ఇది నిజంగా జరిగిందా లేదా అన్నదానిపై పరిశోధకులకు అనుమానాలు ఉన్నయి. ఎంటుకంటే, మీరాబాయి మరణించిన 15 సంవత్సరాల తరువాత, అనగా 1562లో అక్బర్ కోర్టులో తాన్‌సేన్ చేరాడు. అదేవిధంగా, కొన్నింటిలో గురు రవిదాస్ మీరాబాయి గురువు అని రాసివుంది, అయితే దీనిని ధృవీకరించే చారిత్రక ఆధారాలు లేవు. ఈ విషయం ఇతరులు అంగీకరించలేదు. మీరాబాయి గురించి ప్రస్తావించిన మూడు వేర్వేరు పురాతన రికార్డులు అన్నీ 17వ శతాబ్దం నుండి (మీరాబాయి మరణించిన 150 సంవత్సరాలలో) వ్రాయబడ్డాయి. వాటిల్లో ఆమె బాల్యం గురించి లేదా భోజరాజ్‌తో ఆమె వివాహం చేసుకున్న పరిస్థితుల గురించి ఏమీ ప్రస్తావించబడలేదు. ఆమెను హింసించిన వ్యక్తులు ఆమె అత్తమామలు లేదా కొంతమంది రాజ్‌పుత్ రాజకుటుంబానికి చెందినవారని కూడా పేర్కొనబడలేదు. మీరాను హింసించడానికి మతపరమైన లేదా సామాజిక సంప్రదాయాలు కారణమయ్యే అవకాశం లేదని, రాజ్‌పుత్ రాజ్యం – మొఘల్ సామ్రాజ్యాల మధ్య సైనిక ఘర్షణ దీనికి కారణం కావచ్చని నాన్సీ మార్టిన్–కెర్షా పేర్కొన్నాడు. మీరాబాయి మేవాడ్ రాజ్యాన్ని విడిచిపెట్టి తీర్థయాత్రలకు వెళ్ళిందని ఇతర కథలలో చెప్పబడింది. తన చివరి రోజుల్లో, మీరాబాయి ద్వారక (బృందావన్) నివసించిందని, అక్కడ 1547లో కృష్ణుడి విగ్రహంలోకి ప్రవేశంచడం ద్వారా ఆమె అదృశ్యమైందని పురాణాలు చెబుతున్నాయి. మీరా తన జీవితాన్ని కృష్ణుడికి అంకితం చేసి, భక్తి గీతాలను రూపొందించి, వాటిని గానం చేసినందువల్ల మీరాబాయి భక్తిమార్గంలో నడిచిన కవయిత్రిగా అంగీకరించారు. మీరాబాయి రాసిన అనేక పాటలు ప్రస్తుతం భారతదేశంలో గానం చేయబడుతున్నాయి. ఇవి ఎక్కువగా భక్తి పాటలు (భజనలు) అయినప్పటికీ దాదాపు అన్నింటిలో తాత్విక అర్థాలు ఉన్నాయి. ఈమె రాసిన గీతాలలో "పయోజీ మైనే రామ్ రతన్ ధన్ పాయో" ఒక గీతం. మీరాబాయి రాజస్థానీ భాషలో మెట్రిక్ పద్యాలు (లిరికల్ పాడాస్) రాసింది. ఈమె వేలాది గీతాలు ఈమె రాసినట్టు చెప్పబడుతున్నప్పటికీ, వాస్తవానికి ఎన్ని గీతాలును స్వయంగా రాసిందనే విషయంపై పరిశోధకులలో బేధాభిప్రాయాలు వచ్చాయి. ఈమె కవిత్వానికి లిఖిత ప్రతులు ఏవీ లేవు, 18వ శతాబ్దం ఆరంభం నుండి, ఈమె మరణించిన 150 సంవత్సరాల తరువాత ఈమె పేరుతో రెండు గీతాలతో కూడిన తొలి రికార్డులు ఉన్నాయి. అలిస్టన్, సుబ్రమణియన్ ఇద్దరు అనువాదకులు మీరాబాయి రచనల్లో కొన్నింటిని ఎంపికచేసి భారతదేశంలో ఆంగ్ల అనువాదంతో ప్రచురించారు. షెల్లింగ్, లాండెస్–లెవి యునైటెడ్ స్టేట్స్ అమెరికాలో సంకలనాలను అందించారు. స్నెల్ ది హిందీ క్లాసికల్ ట్రెడిషన్ పేరుతో అనువాద సంకలనాన్ని అందించాడు. సెయింట్ రవిదాస్‌తో పరిచయం ఏర్పడిన తర్వాత సేథి మీరాబాయి రాసిన కవితలను సేకరించి అనువదించింది. రాబర్ట్ బ్లై, జేన్ హిర్ష్‌ఫీల్డ్ ఇంగ్లీష్ అనువాదకులు మీరాబాయి రాసిన కొన్ని భజనలను మీరాబాయి ఎక్స్టాటిక్ పోయమ్స్ పేరుతో ఇంగ్లీషులోకి అనువదించారు. మీరాబాయి జీవితకథ అధారంగా 1945లో ఎం.ఎస్. సుబ్బలక్ష్మి నటించిన తమిళ భాషా చిత్రం మీరా, 1979లో గుల్జార్ హిందీలో రూపొందించిన మీరా అనే రెండు సినిమాలు రూపొం దాయి. 2009–2010 మధ్యకాలంలో మీరా పేరుతో టీవీ సిరీస్ కూడా రూపొందింది. మీరాబాయి భజనలతో 2009, అక్టోబరు 11న మీరా – ది లవర్ మ్యూజిక్ ఆల్బమ్ కూడా రూపొందించ బ డింది. మెర్టాలోని మీరా మహల్ మ్యూజియంలో శిల్పాలు, చిత్రాలతో మీ రాబాంఐ జీవిత కథను చెప్పబడింది.

**ఎస్.రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)**

# మార్చి 20..ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

పిచ్చుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20వ తేదీని పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటున్నారు. మొట్టమొదటి ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని 2010లో పాటించారు. అంతర్జాతీయంగా పిచ్చుకల సంరక్షణ కోసం ఈ దినోత్సవాన్ని నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా.. ఫ్రాన్స్‌కు చెందిన ఎకో–సిస్ యాక్షన్ ఫౌండేషన్, ఇతర జాతీయ, అంతర్జాతీయ సంస్థల తోడ్పాటుతో నిర్వహిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అంతరించి పోతున్న సహజ జీవవైవిధ్యం, జాతుల సంరక్షణ అవసరాన్ని గుర్తించి, వాటిని కాపాడు కోవడానికి ప్రజలను ఏకం చేయడమే ఈ పిచ్చుకల దినోత్సవ ముఖ్యోద్దేశం. ఒకప్పుడు సూర్యోదయానికి పూర్వమే, ఆహ్లాద వాతావరణాన్ని కల్పిస్తూ, గూళ్ళల్లో నుండి బయటకు వచ్చి, కళ్లు తెరవగానే కనిపించే ముద్దులొలికే పిట్టల కిచకిచల ధ్వనులు నేడు కరువయ్యాయి. పిచ్చుకలు ఒకనాడు పంట చేలల్లో, పల్లె ముంగిళ్లలో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవి. నాడు గ్రామాల లోని ఇళ్ల ముంగిట ఇవి గుంపులుగా వాలడం ఏదో అలికిడి అవగానే తుర్రుమని ఎగరడం వంటి దృశ్యాలు సందడిగా చూడముచ్చటగా ఉండేవి. చెట్లపై కట్టుకున్న గూళ్లు చాలా అద్భుతంగా ఉండేవి. జనావాసాలతో మమేకమై జీవిస్తున్న వీటి విషయాలలో ఇవి మెత్తని పీచు వట్టి వాటితో గూడు కట్టడం, గుడ్లను పొదగడం, నోటితో ఆహారాన్ని తెచ్చి పిల్లలకు అందించటం, ఆ పిల్లలు రెక్కలొచ్చి ఎగిరెంత వరకు జాగ్రతగా కాపాడటం మనకు తరచూ కనిపించే దృశ్యాలు, ఈ దృశ్యాలు తల్లి ప్రేమకు నిదర్శనంగా నిలుస్తాయి. జీవన శైలిలో పెనువేగంగా వచ్చిన మార్పే 'పిచ్చుకపై బ్రహ్మాస్త్రం'గా పరిణమించింది. పిచ్చుక జాతి అంతరించనుంది. శరవేగంగా పట్టణీకరణ, అంతరిస్తున్న పచ్చదనం, రసాయనాలతో పళ్లు, ఆహార ధాన్యాల ఉత్పత్తి. పిచ్చుకలు అంతరించి పోవడానికి కారణాలు. ఒకప్పుడు చైనాలో పిచ్చుకలంటే చీడ పురుగులుగా భావించే వారట. పంటలను నాశనం చేస్తున్నాయని, ఆహార ధాన్యాలను అధికంగా తినేస్తున్నాయనే అపోహతో చైనాలో పిచ్చుకల జాతిని నాశనం చేయడానికి నడుం బిగించి, తగిన చర్యలు తీసుకున్నారట. ఫలితంగా చైనాలో అతి తక్కువ సమయంలో పిచ్చుకలు మొత్తం నశించాయట. వాస్తవానికి పిచ్చుకల ఆహారం పంట పొలాలపై దాడి చేసే చిన్న చిన్న పురుగులు, క్రిమికీటకాలు. ఈ సంగతి గ్రహించని చైనీయులు వాటిని వినాశాన్ని కోరుకున్నారు. పిచ్చుకలు లేని కారణంగా పంటలకు మరింతగా పురుగుపట్టి 1958–61 మధ్య కాలంలో చైనా తీవ్రమైన ఆహార కొరతను అనుభవించిందట. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రపంచానికి తెలియకుండా రహస్యంగా ఉంచిందని చెపుతుంటారు. గతంలో ఊర పిచ్చుకలు పల్లెటూర్లల్లో విరివిగా వుండేవి. రైతులు పిచ్చుకల ఆహారం కొరకు వరి కంకులను గుత్తులుగా కట్టి ఇంటి చూరుకు వేలాడ దీసే వారు. రైతులు జొన్న, సజ్జ తదితర సంప్రదాయ పంటలను సాగు చేస్తుండేవారు. వాటిని తిని పక్షులు జీవించేవి. అయితే ప్రస్తుతం పత్తి తరహా వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపిస్తుడడంతో పిచ్చుకలకు ఆహారం కరువైంది. ప్రస్తుతం పంటలు లేక ఆహారం కరువై, పూరిళ్ళ స్థానంలో సిమెంట్ గృహాలు, ఇంకా అనేక కారణాల వలన పల్లెల్లో అవి కనబడడం



లేదు. పిచ్చుకలలో ఇంచుమించు 35 జాతులు ఉంటే, అవి కాలక్రమేణ కనుమరుగు అవుతున్నాయి. పిచ్చుకల ఉనికికి ఏర్పడుతున్న ప్రమాదాల నివారణకు ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరం మార్చి 20 న ప్రపంచ పిచ్చుకల దినోత్సవమును నిర్వహిస్తున్నాయి. అందుకు అవసరమైన కార్యక్రమాలను చేపడుతున్నాయి. పిచ్చుకల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం తపాలా ఈ బిళ్లను కూడా విడుదల చేసింది. పర్యావరణాన్ని కాపాడే ఈ పిచ్చుకల జాతిని సంరక్షించుకు నేందుకు అందరూ నడుం బిగించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పల్లెల్లో నివసించే వారు ఊరపిచ్చుకల గూళ్లు కనబడితే వాటిని జాగ్రత్తగా సంరక్షించు కోవాలి. కృత్రిమమైన పిచ్చుకగూళ్లను ఏర్పాటు చేయడం ద్వారా పిచ్చుక జాతిని కొంతవరకు సంరక్షించ వచ్చని శాస్త్రవేత్తల సలహా. పిచ్చుకల సంరక్షణను ప్రోత్సహించేందుకు ఎన్ఎఫ్ఎస్ సంస్థ పిచ్చుకల అవార్డులను కూడా అంద జేస్తున్నది.

**రామ కిష్టయ్య సంగన భట్ల..**

# కాంగ్రెస్ గూటికి 'పోతుగుంట'

## ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీకాళహస్తి నుంచి పోటీ



**శ్రీకాళహస్తి , మార్చి19 ( ఆంధ్ర పత్రిక):** శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్నికల బరిలో దూసుకుపోతున్న టిడిపికి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ సీనియర్ నేత, ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ పోతుగుంట గురవయ్య నాయుడు తనయుడు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసీ రెడ్డి సమక్షంలో పోతుగుంట రాజేష్ నాయుడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. పోతుగుంట రాజేష్ నాయుడు ప్రముఖ వైద్యుడిగా, వ్యాపారవేత్తగా ఉన్నాగానీ, తండ్రి ఆశయాలు, రాజకీయం పై ఉన్న మక్కువతో గత రెండేళ్లుగా శ్రీకాళహస్తిలో మకాం వేసి సేవా కార్యక్రమాల్లో మునిగితేలుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన శ్రీకాళహస్తి నుంచి టిడిపి టిక్కెట్టు గట్టిగానే ఆశించారు. టిడిపి నుంచి ఆ పార్టీ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు నుంచి గట్టి పోటీనే ఉంది. ఈ క్రమంలో తనకే టిక్కెట్టు కావాలని ఢిల్లీ స్థాయిలో రాజేష్ నాయుడు మంతనాలు జరిపారు. తీరా కూటమి పొత్తులో భాగంగా శ్రీకాళహస్తి టికెట్టు బొజ్జల సుధీర్ రెడ్డికి దక్కడంతో రాజేష్ నాయుడు కోరిక ఫలించలేదు. యువకుడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా మార్పు కోరుకుంటున్న రాజేష్ నాయుడు చివరకు కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీకాళహస్తి నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతుండడం గమనార్హం. రాజేష్ నాయుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక శ్రీకాళహస్తిలో సంచలనమే కానుంది. ఆయనకు తొట్టంబేడు మండలంతో పాటు శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో కూడా కమ్మ సామాజిక వర్గంలో మంచి పట్టు ఉంది. గత రెండేళ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ అన్ని సామాజిక వర్గాల ప్రజలకు కూడా దగ్గరయ్యారు. టిడిపి సీనియర్ నేతగా ఉన్న రాజేష్ నాయుడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో టిడిపి వర్గాలను కలవర పెడుతుందని చెప్పుకోవాలి. ఆయన రానున్న ఎన్నికల్లో గెలిచినా, గెలవకపోయినా ప్రత్యామ్నాయ రాజకీయాలతో పాటు, మార్పు కోసం పాటుపడ్డ వ్యక్తిగా నిలిచిపోతారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను బరిలో ఉంటా..



**హిందూపురం, మార్చి 19 (ఆంధ్ర పత్రిక) :** మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఎంహెచ్ ఇనాయతుల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంహెచ్ ఇనాయతుల్లా అభ్యర్థిగా ఉంటారని పేర్కొన్నారు. ఎంహెచ్ ఇనాయతుల్లా మాట్లాడుతూ గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనను హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉంటానని తనను ఆశీర్వదించాలని కల్లూరు ప్రజలను కోరారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కల్లూరు సుబ్బారావు పుట్టిన గడ్డ నుండి తాను ఎన్నికల ప్రచారం ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కదిరప్ప, జిల్లా ఏపీసీసీ సభ్యులు శ్యామ్ కిరణ్,కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు రామాంజనేయులు, హిందూపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంత రాయుడు, లేపాక్షి ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు గంగాధరప్ప, కల్లూరు పంచాయతీ కన్వీనర్ నాగిరెడ్డి, నాయకులు మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార వాహనానికి ప్రత్యేక పూజలు



**హిందూపురం, మార్చి 19 (ఆంధ్ర పత్రిక) :** స్థానిక వైస్సార్సీపీ కార్యాలయం వద్ద ఎన్నికల ప్రచార వాహనానికి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పూజా కార్యక్రమం చేపట్టారు. ప్రచార వాహనానికి టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనాన్ని ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు జరుగుతున్న మంచిని అడ్డుకునేం దుకు జెండాలు జతకట్టే టిడిపి,జనసేన, బిజెపి పెత్తందారులపై పోరాడేందుకు మేము సిద్దమన్నారు. యుద్ధంలో ఒంటరి పోరాటానికి మేము సిద్ధమని, దుష్ట చతుష్టయాన్ని, గజ దొంగల ముఠాన్ని ఓడించడానికి సిద్ధమన్నారు. టీడీపీ పార్టీని హిందూపురం నుంచి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.హిందూపురం నియోజకవర్గానికి 40 ఏళ్ల నుంచి పట్టిన పీడను వదిలించుకోవడానికి నేను సిద్ధమని మీరు సిద్ధమా అన్నారు. ఈ సారి సార్వత్రిక ఎన్నికలలో మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి వైఎస్ఆర్సిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపిక నన్ను,ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మను నిలబెట్టడం జరిగిందని కావున ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి వేయించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వన్నియ అగ్నికుల క్షత్రియ సంఘ భవనం కొరకు

# మంత్రికి వినతి



**బంగారుపాళ్యం- మార్చ్ 19(ఆంధ్రపత్రి):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం వన్నియ అగ్నికుల క్షత్రియ సంఘం తరఫున పూతలపట్టు నియోజకవర్గ అధ్యక్షులు హేమగిరి ఆధ్వర్యంలో తమ సంఘానికి కమిటీ హాల్ ఏర్పాటు చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. గత రెండు రోజుల క్రితం బంగారుపాళ్యం మండల పర్యటనకు విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ను కలసి, రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా ఆధ్వర్యంలో తమకు భవనాన్ని మంజూరు చేయాలని విన్నవించుకున్నారు.దీనిపై స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండల నాయకులతో చర్చించి, ఏ ఒక్క విషయాన్ని కుమార్ రాజాకు తెలుపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం వన్నియ అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు హేమగిరి, కార్యదర్శి సురేష్, ఉప కార్యదర్శి బిస్లరీ కుమార్, ఉపాధ్యక్షులు ఎన్ కోటూర్ శంకర్ తదితర సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తగ్గువారిపల్లి పంచాయతీకి

# సంత వేలం ద్వారా రూ. 505000 ఆదాయం



**బంగారుపాళ్యం-మార్చి19(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని తగ్గువారిపల్లి గ్రామపంచాయతీ దినసరి సంత 1.4.2024 నుండి 31.3.2025వరకు వేలం ద్వారా పంచాయతీకి రూ- 505000 వచ్చినట్లు స్థానిక సర్పంచి వాణిప్రియ, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్‌లు తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

### ఎన్నికల సక్రమంగా నిర్వహించే విధంగా

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**తొట్టంబేడు ,మార్చి 19 (ఆంధ్ర పత్రిక):** ఎన్నికల సక్రమంగా నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తొట్టంబేడు ఎంపీడీవో ప్రవీణ్ అన్నారు. మంగళవారం సాంబయ్య పాలెం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు ప్రకటించి నందున సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలని సూచించారు. వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు తీసి వేయించాలని, ఇప్పటికే తీసివేసినవి తిరిగి ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేసి పూర్తిస్థాయిలో కవర్ చేయాలని సూచించారు. సిబ్బంది, వాలంటీర్లు ఎవరు కూడా ఎన్నిక ల ప్రచారాలలో పాల్గొనడం గాని, రాజకీయ సమావేశాలలో పాల్గొనడం కానీ చేయకూడదని తెలిపారు. ఎన్ని కల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల ద్వారా క్రమశిక్షణ చర్యలు చేపట్టబడునని తెలిపారు. ప్రైవేట్ స్థలాలలో కూడా అనధికార రాజకీయ ప్రచార ఫ్లెక్సీలు, బ్యానర్లు మొదలైనవి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు సిబ్బంది అందరూ పక్షపాతం లేకుండా ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు విధులు నిర్వహించి ఎన్నికల సక్రమ నిర్వహణకు కృషి చేయాలని కోరారు. మండల విస్తరణ అధికారి తరుణాక్ష రెడ్డి , పంచాయతీ కార్యదర్శి జ్ఞాన ప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పురం పార్లమెంట్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం..

-పురం పార్లమెంట్ స్థానానికి ఎంతో చారిత్రక చరిత్ర ఉంది....

-అలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నది తమ సంకల్పం.....

ప్రతి ఒక్కరు ఆశీర్వదించండి.....

-చైతన్య యాత్ర ర్యాలీలో

కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి..





**హిందూపురం, మార్చి 19 (ఆంధ్ర పత్రిక):** కాకినాడ పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలో జయహో హిందూపురం అనే నినాదంతో భారీ ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో వేదమంత్రాలతో స్వామి వారికి పూజలు గావించి చైతన్య రథంపై పరిపూర్ణానంద స్వామి ప్రధాన రహదారి గుండా చైతన్య యాత్ర సాగించారు, జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలు చేస్తూ ద్విచక్ర వాహనంలో హిందూ బంధువులందరూ సూగురు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి ఇందిరానగర్, వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్ , ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహం, గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్లో జరిగిన బహిరంగ సభలో పూర్ణానంద స్వామి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం లో కాషాయం జండా ఎగరవేయడం తమ లక్ష్యమని ఆ దిశగా ముందుకెళుతున్నానని పేర్కొన్నారు. కొంతమంది కుళ్ళు, కుతంత్రాలతో స్వార్థపరులు లేనిపోని వదంతుల సృష్టించి తప్పుదోవ పట్టిస్తున్నారని వాటిని ఏమాత్రం నమ్మకండి ఖచ్చితంగా హిందూపురం పార్లమెంట్లో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హిందూపురం పార్లమెంట్ స్థానానికి ఎంతో చారిత్రక చరిత్ర ఉందని అలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో గత 30 రోజులుగా హిందూపురం పార్లమెంట్ లో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో పర్యటించడం జరిగిందన్నారు. దేశంలో ఎన్ని పార్లమెంట్ స్థానాలు ఉన్నప్పటికీ అందులో హిందూపురం పార్లమెంట్ చాలా కీలకంగా మారిందని తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా రాజకీయ నాయకుల కబందా హస్తాల్లో భారతదేశం ఎంతో నష్టపోయిందన్నారు. అదే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎంతో శాంతియూతంగా ఉంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అందులో ఏమాత్రం సందేహం లేదని మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని తద్వారా మరింత దేశం అభివృద్ధి అవుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం తమ లక్ష్యం ఆ దిశగా ముందుకెళ్తామని పరిపూర్ణానంద స్వామి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్.ఎస్.ఎస్, భజరంగ్ దళ్, పెద్ద ఎత్తున హిందూ సోదరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లా వైద్య అధికారిని కలిసిన

# డాక్టర్స్ అసోసియేషన్ బృందం



**బేస్తవారిపేట మార్చి 19(ఆంధ్ర పత్రిక):** ప్రకాశం జిల్లా వైద్యాధికారిని ఓ రాజ్యలక్ష్మి ని కలిసి వైద్యశాలలో వైద్యుల యొక్క సమస్యలను తెలియ జేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్యాధి కారి ఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వైద్యుల యొక్క సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని వైద్యుల కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బేస్తవారి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి పృథ్వీరాజ్ మోక్షగుండం ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ పూసలపాడు ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ రాహుల్ గల్జరు గుల్లా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తన నివాసంలో బొల్లినేని జన్మదిన వేడుకలు



**శ్రీకాళహస్తి, మార్చి 19 (ఆంధ్ర పత్రిక):** శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి మాజీ సర్పంచ్, సేవా తత్పరుడు, నిరంతర నిత్య అన్నదాన ప్రదాత టిడిపి సీనియర్ నాయకులు తన నివాసంలో మంగళవారం ఆయన అభిమానులు సమక్షంలో ఘనంగా బొల్లినేని జగన్నాథం నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయన నివాసముకు వచ్చి నియోజకవర్గంలో పలువురు ప్రముఖులు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లింలను ఆదరించేది తెలుగుదేశం పార్టీనే



**శ్రీకాళహస్తి, మర్చి 19 (ఆంధ్ర పత్రిక):** గడచిన నాలుగు దశాబ్దాల కాలంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముస్లింలపై అనేక అరాచకాలకు పాల్పడిన వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం నుండి ముస్లింలను రక్షించి, అక్కున చేర్చుకొని ఆదరించేది తెలుగుదేశం పార్టీ మాత్రమే అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన గడచిన నాలుగున్నర సంవత్సరాలలో శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ముస్లిం కుటుంబాల సంక్షేమం అటకెక్కిందని సుధీర్ రెడ్డి ఆరోపించారు. గతంలో తన తండ్రి స్వర్గీయ గోపాలకృష్ణా రెడ్డి పాలనలో ముస్లింలకు అందించిన అభివృద్ధి, సంక్షేమం తప్ప, ప్రస్తుత వైసిపి పాలనలో ఇటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కానీ, అటు రాష్ట్రంలో కానీ ఒక్క రూపాయి సంక్షేమం, అభివృద్ధి జరగలేదని సుధీర్ రెడ్డి ఆరోపించారు.వైసిపి నాయకుల వేధింపులకు తమ మాన ప్రాణాలను కోల్పోయిన నంద్యాలకు చెందిన సలాం కుటుంబం, పలమనేరు కు చెందిన పదవ తరగతి విద్యార్థిని మిషాబ్ ఫాతిమా వంటి వారి ఆత్మహత్యలకు కారణమైన జగన్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పడానికి ముస్లిం సమాజం మొత్తం ఒక్క తాటిపైకి రావాలని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వంలో అనేక దౌర్జన్యాలకు గురైన ముస్లిం మైనారిటీ వర్గాలకు తెలుగుదేశం పార్టీలో మాత్రమే ఆదరణ లభిస్తుందని చెబుతూ మంగళవారం స్థానిక 18 వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి సయ్యద్ చాంద్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలకు చెందిన వారు అనేకమంది తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వార్డు పరిధిలోని అష్రఫ్, నజీర్, పండు, ఆదిల్, అహ్మద్, ముజీబ్, మహమ్మద్, సమద్, సాధిక్, సాజిద్, రబ్బానీ, కాలేషా, మునీర్ తదితరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, షేక్ జిలానీ, నూర్ మొహమ్మద్, మహబూబ్ బాషా, హబీబ్, అహ్మద్, షేక్ రియాజ్, సురాజ్, మెహరుల్లా, రబ్బానీ, ఉస్మాన్, మహ్మద్ అలీ, రామచంద్రయ్య, మణి, మునిరాజా యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు భరోసా కల్పించేందుకే

# కేంద్ర బలగాలతో కవాతు



**పాలసముద్రం మండలం మార్చ్ 19(ఆంధ్రపత్రిక):** ప్రజలకు అన్నివిధాల రక్షణగా ఉండేందుకు మేమున్నామని భరోసా కల్పించేందుకే ప్రత్యేక కేంద్ర బలగాలతో కవాతును నిర్వహించినట్లు ఎస్ఐ బి.భారతి పేర్కొన్నారు. ట్రైన్ డిఎస్పి పవన్ కుమార్, ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో పలు పంచాయతీలలో ప్రత్యేక బలగాలతో కవాత్తును నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైన్ డిఎస్పి విలేకరుల తో మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి, స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తాయన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు తోడ్పడాలని ఆయన కోరారు.

## బీవీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం యన్ ఎ. జబ్బార్



**నందవరం, మార్చి 19( ఆంధ్ర పత్రిక):** నందవరం మండలం టిడిపి మైనార్టీ నాయకు లు నాగలదిన్నె యన్ ఎ. జబ్బర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే టిడిపి మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డితోనే సాధ్యమని విలేకరుల సమావేశంలో అన్నారు. నియోజ కవర్గంలో తాగునీరు, డ్రైనేజీ,రోడ్డు రవాణా సమస్యలు తీర్చడంలో వైసిపి ప్రభుత్వం విఫల మైందన్నారు. గ్రామములో తీవ్రమైన తాగునీటి సమస్య ఏర్పడిందని త్రాగునీరు కలుషితమై వస్తున్నాయని యన్ ఎ.జబ్బార్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగలదిన్నె తుంగభద్ర నదిలో విచ్చలవిడిగా ఇసుకను తవ్వేస్తు న్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సమస్యల గురించి అధికారులకు విన్నవించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారు అని అన్నారు. సమస్యల తీరాలంటే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వల్లే సాధ్యమని అన్నారు. బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గెలుపునకు సైనికులగా పనిచేస్తామని యన్ ఎ జబ్బార్ అన్నారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు.

# గుంటుపల్లి మృతికి సంతాపం



**శ్రీకాళహస్తి, మార్చి 19 (ఆంధ్ర పత్రిక):** టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు, గతంలో రెండుసార్లు నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేసిన ప్రముఖ బీసీ నాయకుడు గుంటుపల్లి నాగేశ్వరరావు నరసరావుపేట లోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.గుంటుపల్లి నాగేశ్వరరావు గారి అకాల మరణానికి సంతాపం తెలుపుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి, మునిరాజా యాదవ్, బీమాల వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, కృష్ణమూర్తి, కుమార్, సాయి నాయుడు, ప్రకాష్, జయకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

### సినుముద్దూరు గురవయ్య మృతికి

# నివాళులర్పించిన టిడిపి నాయకులు



**తొట్టంబేడు, మార్చి 19 (ఆంధ్ర పత్రిక):** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం కాసరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సినుముద్దురు గురవయ్య మంగళవారం మృతి చెందారు. వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి గురవయ్య కుటుంబాన్ని ఓదార్చి మనో ధైర్యాన్ని చెప్పిన టిడిపి తొట్టంబేడుమండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, చింతపట్ల భాస్కర్ నాయుడు, చెన్ను రాఘవులు యాదవ్ యువత అధికార ప్రతినిధి,మాజీ సర్పంచ్ చెంచయ్య, మాజీ సర్పంచ్ విమలమ్మ, మాజీ, ఎంపీటీసీ, సంపూర్ణమ్మ,, బూత్ కన్వీనర్, గిరి ,చంగల్ రాయులు వెంకటరమణ గౌడు, గోపాలయ్య, రత్నం నాయుడు, వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సంయుక్త కలెక్టర్



**హిందూపురం, మార్చి 19 (ఆంధ్ర పత్రిక) :** స్థానిక అసెంబ్లీ నియాజకవర్గం రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ అబిషేక్ కుమార్ స్థానిక మండల పరిధిలోని కొల్లకుంట, కొట్నూరు, మోతుకపల్లిలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం పరిశీలించారు.ర్యాంప్‌లు, లైటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్ల మరమత్తులను ఆయన పరిశీలించారు. అలాగే కొట్నూరులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రం 17 ను మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించడం జరిగింది.అయన వెంట హిందూపురం తహసిల్దార్ సీ హచ్ శివ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, మునిసిపల్ కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి నుండి 24వ తేదీ వరకు

## శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

**తిరుమల, మార్చి 19, ఆంధ్రపత్రిక :** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఈ నెల 20 నుండి 24వ తేదీ వరకు జరుగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు ఈ నెల 20న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు 21న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు 22న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు 23న ఐదుసార్లు, చివరి రోజు 24వ తేదీ ఏడు సార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :** తెప్పోత్సవాల కారణంగా ఈ నెల 20, 21వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, ఈ నెల 22, 23, 24వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

### జూన్ నెల శ్రీవారి దర్శనం,

## ఆర్జితసేవా టికెట్లు, శ్రీవారి సేవ కోటా విడుదల

**తిరుమల, మార్చి 19,ఆంధ్రపత్రిక :** తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం జూన్ నెలకు సంబంధించి ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్న దర్శనం, ఆర్జితసేవా టికెట్లు, శ్రీవారి సేవ కోటా వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల18వ తేదీ ఉదయం 10 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించి టికెట్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను విడుదల చేస్తారు. ఈ జూన్ 19 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న జ్యేష్టాభిషేకం ఉత్సవంలో పాల్గొనేందుకు మార్చి 21న ఉదయం 10 గంటలకు భక్తులకు అందుబాటులో ఉంచుతారు. ఈ నెల 21న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి వర్చువల్ సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మో త్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు, దర్శన టికెట్ల కోటాను విడుదల చేస్తారు. ఈ నెల 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు అందుబాటులో ఉంటాయి. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల దర్శనం, గదుల కోటాను విడుదల చేస్తారు. ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల దర్శనటికెట్ల కోటాను విడుదల చేస్తారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టకెట్లను భక్తులకు అందుబాటులో ఉంచుతారు. ఈ నెల 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను విడుదల చేస్తారు. ఈ నెల 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతిలోని శ్రీవారి సేవ కోటాను, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. టిటిదేవస్థానమ్స్.ఏపి.జిఓవి.ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టిటిడి కోరుతున్నది.

### అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి

## ముసుగు తొలగించాలని వినతి



**నందికొట్కూర్, మార్చ్ 19, ఆంధ్ర పత్రిక:** అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ముసుగు తొలగించాలని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం తాసిల్దార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దామోదర్ రెడ్డి, నందికొట్కూర్ మున్సిపల్ కమిషనర్ సుధాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 16న పట్టణంలోని కేజీ రహదారిలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ముసుగు వేయడం జరిగింది, తెలుగు భాష మాట్లాడే ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలను సైతం కోల్పోయాడని, ఎటువంటి రాజకీయ పార్టీకి, సంబంధించిన వ్యక్తి కాదని, పొట్టి శ్రీరాములు విగ్రహమును యధావిధిగా బహిర్గతంగా ప్రదర్శనకు అనుమతి ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వీర బొమ్మ నాగ సత్యనారాయణ, వీర బొమ్మ శ్రీనివాసులు, నాగేశ్వరరావు, పార్థసారథి, ఎల్ఐసి శీను, మురళీధర్, నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి మా భూమిని కాపాడండి



**గూడూరు, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** భూ కబ్జాదారుల నుండి మా భూములను కాపాడండి అని బాలాయపల్లి మండలం, కోటం బేడు గ్రామస్థులు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాల యంలో సి.పి. ఎం నాయకులతో కలిసి ఆర్డీవోకి అర్జీ ఇచ్చారు.ఈ సందర్భంగా గూడూరు సి.పి. ఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ 1979వ సంవత్సరంలో ఎస్సీ, బీసీలకు ప్రభుత్వం డి. కేటి పట్టాలు మంజూరు చేసి ఉన్నారు. వీరి పేర్లను వెబ్ ల్యాండ్‌లో కుడా నమోదు చేసి ఉన్నారు. అదే గ్రామానికి చెందిన అగ్ర కులస్థులు తాటి పర్తి బాల రామీ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రేవతిలు భూములను స్వాధీనం చేసుకొని ఉన్నారన్నారు. గత 10 ఏళ్లుగా రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుం డా పోయిందన్నారు. ఇకనైనా ఆర్డీవో విచారించి ఎస్సీ, బీసీ భూములను అగ్ర కులస్థుల నుండి ఇప్పిం చాలని కోరుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గళం భద్రత వైఫ్యలంపై చర్యలు తీసుకోవాలి



**గూడూరు, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** ఈనెల 17వ తేదీ చిలకలూరిపేట వద్ద జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభలో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేదని ఎలక్షన్ కమిషన్ విచారణ జరిపించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గూడూరు నియోజకవర్గ టిడిపి బిజేపి జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ చిలకలూరిపేట వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభ సూపర్ హిట్ అయిందని అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి బహిరంగ సభలో పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించలేదని ఎక్కడెక్కడ ట్రాఫిక్ జామ్ అయిందని తెలిపారు అధికార పార్టీ కి మద్దతుగా పోలీసుల విధులు నిర్వహించడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఎలక్షన్ కమిషన్ విచారణ జరిపించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కేంద్ర పథకాలను తమ పథకాలుగా రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఈ విషయాన్ని తెలియజేశారని వెల్లడించారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

### అభివృద్ధి చేసిన నాయకుడ్ని ఎన్నుకోండి

### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి పిలుపు



**డోన్, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** నియోజకవర్గంలో తన ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని, అభివృద్ధి చేసిన నాయ కుడిని ఎన్నుకోవాలని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మధు ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన యువతతో బుగ్గన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పట్టణంలో వందలాది మంది యువతీ యువకులతో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన యువతీ యువకులతో ముఖాముఖి గా మంత్రి బుగ్గన మాట్లాడారు.టీడీపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, కే ఇ కుటుంబీకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముందుగా అభివృద్ధి దిశగా డోన్ ను మార్చేందుకు మంత్రి విజన్ ఏంటని వాణి అనే యువతి ప్రశ్నించారు. డోన్ నలువైపులా రహదారులు, ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజ్ లు, స్కిల్, ఎంఎస్ఎంఈ ట్రైనింగ్ సెంటర్ లు,రైల్వే,ఎయిర్ పోర్ట్ ఇలా అన్ని వసతులుండేలా చేశాం, ఇక మిగిలింది పారిశ్రామికాభివృద్ధేనని మంత్రి బదులిచ్చారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గురించి సులోచన అనే యువతీ ప్రశ్నించగా డోన్ ప్రాంతంలో 36 చెరువులు నింపి సాగునీరు, తాగునీరు ఇవ్వడమే గాక, షెఫర్డ్ ట్రైనింగ్ సెంటర్, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీలను నిర్మించాం..రూ.50 కోట్లతో ప్యాపిలిలో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్ నిర్మిస్తున్నాం..త్వరలోనే ఆ చుట్టు పక్కల రైతులకు మేలు జరిగేలా తీర్చిదిద్దుతా మనీ బుగ్గన స్పష్టం చేశారు.మహిళలు, ఆడపిల్లలు స్వేచ్ఛగా బతకడానికే దిశ యాప్ తీసుకువచ్చామని,లా అండ్ ఆర్డర్ ను మెయిన్ టైన్ చేయడానికి పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చామని, భవిష్యత్ లో రాత్రులు కూడా అమ్మాయిలు స్వేచ్ఛగా ఉద్యోగాలకు ధైర్యంగా వెళ్లొచ్చేలా చర్యలు చేపడతామని మంత్రి స్పష్టం చేశారు.నియోజకవర్గం,రాష్ట్రం, దేశం ముందుకెళ్లేది యువత భాగస్వామ్యం వల్లే ముందుకు వెళ తుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపన నుంచే యువకులకు పెద్దపీట అందుకే మన పార్టీ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ పేరు పెట్టామన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వయసెంత ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు వయసెంత ఎనీ ప్రశ్నించారు. మనుషులతో సంబంధాలు తెగి పోయి చిత్ర విచిత్రంగా బాబు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.చంద్రబాబుతో సమాన వయసు మన డోన్ అభ్యర్థిది..కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి దని,అభివృద్ధి చేయని మీ రాజకీయ అనుభవం దేనికియని మండిపడ్డారు. రాజకీయాల్లో నేను బచ్చానే అని, 30 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఇంజనీరింగ్ చదువులో ఉన్నప్పుడే సర్పంచ్ గా పని చేశానని గుర్తు చేశారు. మీ రాజకీయ అనుభవమెంత..మీ హయాంలో చేసిన అభివృద్ధి ఎంత? చర్చకు సిద్ధమా యని సవాల్ విసిరారు.ఎంత తక్కువ సమయంలో ఎవరెంత అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.కేంద్రమంత్రులుగా, ఉపముఖ్య మంత్రు లుగా హోదాలు అనుభవించినా..కనీసం మీ సొంత ఊళ్లకు రోడ్లు వేయలేని మీరా మా గురించి మాట్లాడేదని కోట్ల,కెఇ లపై మండి పడ్డారు. డోన్ మా అడ్డా అని మాట్లాడే ప్రతిపక్షాలకు డోన్ లో సొంత ఇల్లు కూడా ఎందుకు లేదని ప్రశ్నించారు.40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో మా ఇంటి పక్కన సాయి ఫంక్షన్ హాల్ యేనా మీ అడ్డా యని ఎద్దేవాచేశారు. ఫంక్షన్ హాలులో మాదిరి గానే ఎన్నికల అనంతరం అన్ని సర్దుకుపోవడమే వీరి పనని ఎద్దేవా చేశారు.రోడ్లు, ఆస్పత్రి, గుడి, బడి, కాలేజ్ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌కు లాభం రాకూడదనే డోన్ లో మీ హయాంలో ఏమీ కట్టలేదా అని నిలదీశారు. బేతంచెర్ల నుంచి డోన్‌కు జాతీయ రహదారి, పెద్దమల్కాపురం, చిన మల్కాపురం, వలిసెల,కొచ్చెరువు, కమలాపురం, కన్నపకుంట, కొత్తకోట, కోట్రాయి, తిరుణాంపల్లె, ఇందిరంపల్లె, రేకులకుంటకు వేసిన రోడ్డు అభివృద్ధి కాదా యని ప్రశ్నించారు.వాటర్ గ్రిడ్ ద్వారా రూ.351 కోట్లు ఖర్చుపెట్టి చిట్టచివరి పల్లెలైన ఇందిరంపల్లె, కొత్తబురుజు, చనుగొండ్ల, కౌలుపల్లెలకు 120 కి.మీ పైప్ లైన్ల ద్వారా 76 ఓవర్ హెడ్ ట్యాంకులు కట్టి ఇంటింటికి నీరిస్తే అభివృద్ధి కాదా అన్నారు. 36 చెరువులకు నీరు నింపి 30 గ్రామాలకు సాగు నీరందించామని, రూ.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ మార్కెట్, యువతకు ఉపాధి అవకాశాలందించడానికి రూ.20 కోట్లతో ఐడీటీఆర్ ప్రాజెక్టు,ఓర్వకల్లు దగ్గర మెగా ఇండస్ట్రియల్ పార్కు నిర్మించమన్నారు. ఓర్వకల్ ఎయిర్ పోర్ట్ సమీపంలో బోయింగ్ కంపెనీ ద్వారా పాలిటెక్నిక్, ఐటీఐ, ఫ్లై స్కూల్ ఏర్పాటు చేసామని,మీ అనుభవంలో బడి సంగతి దేవుడెరుగు కనీసం మరుగుదొడ్లు కట్టారా నిలదీశారు. రాజకీయ పార్టీని ఫంక్షన్ హాల్ లో నడిపే ఫంక్షన్ హాలా మీ అడ్డా యని ఎద్దేవా చేశారు.మీరు ఖబడ్దార్ అంటే ఇళ్లల్లో పిల్లలు కూడా భయపడరని,మా కార్యకర్తల జోలికి వస్తే ఊరు కునేది లేదని బుగ్గన హెచ్చరించారు. యువత భవిష్యత్ ను నాశనం చేసేలా స్కిల్ డెవలప్ మెంట్ లో టీడీపీ స్కాం చేసిందని, పిల్లలకు శిక్షణ కార్యక్రమాల పేరుతో రూ.271 కోట్లు అప్పటి టీడీపీ ప్రభుత్వం దోపిడీ చేసినట్లు ఆరోపించారు. అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..అభివృద్ధి చేసిన నాయకుడ్ని ఎన్నుకోండని బుగ్గన పిలుపునిచ్చారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎమర్జింగ్ టెక్నాలజీ,స్పోర్ట్స్ ఇలా అన్నీ డోన్ లో ఉండేలా భవిష్యత్‌లో ఒక ఇన్స్టిట్యూషన్ ఏర్పాటు చేస్తా మనీ,ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణ పొందే యువతకు కూడా డోన్ లో అన్ని సౌకర్యాలు, కేంద్రాలను అందుబాటులోకి తెస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి తోపాటు రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్ దినేశ్ గౌడ్, మహేశ్వర్ రెడ్డి, వైసిపి నాయకులు పోస్ట్ ప్రసాద్, ఆర్ ఇ రాజ వర్ధన్, మల్లంపల్లి రామచంద్రుడు, కమలాపురం శివరామిరెడ్డి, దొరపల్లి చిరంజీవి తో పాటు మండల నాయకులు, యువతీయువకులు పాల్గొన్నారు.

## పురుగులు మందు త్రాగి వ్యక్తి మృతి



**గూడూరు, మార్చి 19,ఆంధ్ర పత్రిక :** గూడూరు మండల పరిధిలోని ఈదలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పురుగులు మందు త్రాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా గ్రామీణ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు ఈ దగలి గ్రామానికి చెందిన ఇనుకుర్తి సుబ్బయ్య(35) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పురుగుల మందు త్రాగాడు అన్నారు. అపస్మారక స్థితికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు ఆయనను మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ప్రైవేట్ హాస్పిటలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు అన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గ్రామీణ వైద్యుల పాదయాత్రకు సంఘీబావం



**యాదమరి, మార్చి19(ఆంధ్రపత్రిక):** గ్రామీణ వైద్యుల గుర్తింపు కోసం విశాఖ జిల్లా నుండి తిరుమల తిరుపతి పాదయాత్ర చేస్తున్న శలాపు శ్రీనివాసరావు బృందానికి మంగళవారం తిరుపతి లో పెడరేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జె,కె రామ్ (తిరుపతి) ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా బాస్ నాయకులు కలసి వారికి సంఘీబావం తెలియచేశారు.ఈ సందర్భంగా శలాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ... గ్రామీణ వైద్యుల గుర్తింపు,సమస్యలు పరిష్కారం కోరకు ఏళ్ళ తరబడి పోరాటాలు చేస్తున్నామని, కొత్తగా ఏర్పడే ప్రభుత్వమైనా చర్యలు చేపట్టి గ్రామీణ వైద్యులుకు ఆగిన శిక్షణా తరగతులు పునః ప్రారభించి మాపై ఆధారపడ్డ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ మార్చి ఒకటవ తారీఖున విశాఖపట్నం జిల్లా రావికమతం మండలం, దొండపూడి గ్రామం నుండి గ్రామీణ వైద్యుల సభ్యులు సహకారంతో పాదయాత్రను ప్రారంభించి గత ఇరవై రోజులు నడక సాగించినట్లు శలాపుశ్రీనివాసరావు తెలియచే శారు.బుధవారం శ్రీవేంకటశ్వర స్వామిని దర్శించుకొని తమ విన్నపం శ్రీవారికి చెల్లించి...త్వరగా శిక్షణా తరగతులు ప్రారంభమయ్యేలా శ్రీవారిని వేడుకుంటామని వారు తెలిపారు. పాదయాత్ర బృందాన్ని కలసి వారిని అభినందించిన వారిలో బాస్ చైర్మన్ యన్.రవి, శ్రీనివాసులు, జవహీర్, కిషోర్, సతీష్ తదితరులు ఉన్నారు.

## నూతన వస్త్ర దుకాణం ప్రారంభం..



**హిందూపురం, మార్చి 19 (ఆంధ్ర పత్రిక) :** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద అయూబ్ బేగ్ బ్రదర్స్ వారి మై ఫ్యాషన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైయస్సార్సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ నూత నంగా వస్త్ర దుకాణం ప్రారంభించిన బేగ్ బ్రదర్స్‌కు శుభాకాంక్షలు తెలియజేసి వ్యాపా రం అభివృద్ధి చెంది ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని వారికి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆసిఫ్, పెప్సీ ఇర్షాద్, కింగ్ సి షఫీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పారుక్, టౌన్ క్లస్టర్ 1 కన్వీనర్ మన్సూర్, నవీన్,మైనార్టీ క్లస్టర్ 1,2 కన్వీనర్లు అయుబ్ బేగ్, షాజహాన్, టౌన్ మహిళా క్లస్టర్ 1 కన్వీనర్ భాను,మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, నాయకులు బేరింగ్ మస్తాన్, ఆసిఫ్, మురళీ, జయ, కురుబ భారతి, కవితా రెడ్డి, చంద్ర తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటిర్లు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండండి



**గూడూరు, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** ఎన్నికల కమిషన్, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను ఖాతరు చేయకుండా వాలంటీర్లు వైసీపీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే వారిని సస్పెండ్ చేసే అవకాశం ఉంటుం ది గనక ఎన్నికల ప్రచారానికి వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు దూరంగా ఉండాలని వారి శ్రేయోభిలా షులుగా ఈ విషయాన్ని తాము తెలియ జేస్తున్నామని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ రావు తెలిపారు. గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షులు, నాయకులతో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీశ్రేణులు అవలంబించాల్సిన విధివిధానాలను గురించి చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన, టీడీపీ,బీజేపీ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్.డి. ఏ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాల నిండిన వారు తప్పనిసరిగా వారి ఓటు హక్కును ఏప్రిల్ 15వ తేదీలోగా నమోదు చేయించుకోవాలని కోరారు. స్థానిక బూతు లెవెల్ ఆఫీసర్లు లేదా మా పార్టీ కార్యాలయాన్ని సంప్రదించిన ఆన్లైన్లో ఓట్లు నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని ఓటు నమోదు చేసుకొని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మండల ఇన్చార్జిలు పట్టణ కమిటీ సభ్యులు ఇంద్రవర్ధన్,భాస్కర్,బాల సుబ్రమణ్యం,శివ కుమార్, క్రాంతి,కార్తిక్,తనుజ్,వేణు, రాము,అశోక్,సాయి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ గూటికి చేరిన

## నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్



**నందికొట్కూరు, మార్చి 19,ఆంధ్ర పత్రిక:** వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అయినా తోగురు ఆర్థర్ మంగళవారం ఏపీ సి సి చీఫ్ వైయస్ షర్మిల ఆధ్వర్యంలో తీర్థం పుచ్చుకున్నారు, వైసీపీ అధిష్టానం స్థానిక ఎమ్మెల్యే అయినాతోగురు ఆర్థర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడంతో, టిడిపిలో చేరుతారని వార్తలు వచ్చాయి, కానీ ఇక్కడ తెలుగుదేశం పార్టీ తరపున అభ్యర్థిని స్థానికునికి ప్రకటించారు, వైఎస్ఆర్సిపి పార్టీ తరపున కడప జిల్లాకు చెందిన డాక్టర్ దారా సుధీర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగాప్రకటించారు, వైఎస్ఆర్సిపి పార్టీలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి ఎమ్మెల్యే ఆర్థర్‌కు వర్గ విభేదాలు ఉండడంతో ఈయనకు టికెట్ ఇవ్వలేదు, దీంతో ప్రజలకు, ఆయన అభిమానులకు ఏ పార్టీలో చేరతారనే ఆలోచనలకు తెర దించుతూ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న అభిమానంతోనే స్థానిక ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు ఆయన వర్గీయులు తెలిపారు.

## దివ్యాంగులకు కృత్రిమ చేతులు



**గూడూరు, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరిలో ఈనెల19 నుండి 26 వరకు జరిగే ఉచిత కృత్రిమ చేతులు అమర్చే కార్యక్రమాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ పేర్కొన్నారు. హెల్ప్ లైన్ నంబర్ 7207403150 నంబర్‌కి ఫోన్ చేసి మీ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు.

### ఓటు హక్కు వినియోగంపై

## అవగాహన కార్యక్రమాలు




**సోమల, మార్చి 19, ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరూ అమూల్యమైన ఓటు హక్కు పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏ.పి.ఎం. శివ తెలిపారు. మంగళవారం ఉదయం సోమల మండలం కందూరు పంచాయతీలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఓటు హక్కు వినియోగంపై మొదటగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం పురవీధులలో ర్యాలీ జరిపి బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. అక్కడ ప్రతి సభ్యుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడం తోపాటు జీవనోపాధి కోసం ఎవరైనా గ్రామం బయట ఉన్నట్లయితే వారందరిని కూడా పిలిపించి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయవలసిన బాధ్యత ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలుదని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి ఓటరు అవగాహన కార్యక్రమం బాధ్యత మనకు అప్పగించిన బాధ్యతను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో .శివ తోపాటు సిసి నరసింహులు సంఘమిత్రలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌తోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు పెద్దపీట



**హిందూపురం, మార్చి 19 (ఆంధ్ర పత్రిక) :** స్థానిక వైస్సార్సీపీ కార్యాలయంలో చిలమత్తూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గా కదిరెప్ప నూతనంగా ఎన్నికైన సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేణు రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు పెద్దపీట వేస్తూ నామినేటెడ్ పదవులలో 50% రిజర్వేషన్ చేస్తూ చట్టం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చారన్నారు.అంతేకాకుండా బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకుని వచ్చారని కావున ఈసారి హిందూపురంలో మహిళలకు పెద్దపీట వేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిసి మహిళలు అయిన కురుబ దీపికకు,ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మకు ఎస్సీలు అందరూ పెద్ద ఎత్తున ఓట్లు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, టౌన్ ఎస్సీ సెల్ క్లస్టర్ 1 కన్వీనర్ అంబేద్కర్ నవీన్, నాయకులు లక్ష్మి నారాయణ, చిన్నప్పయ్య, గంగాధరి, బాలచంద్ర, సతీష్, నరేష్, శివ, శివన్న, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే కోరుకొండ నరసన్న కళ్యాణం

## మధ్యాహ్నం రథోత్సవం రాత్రి స్వామి కళ్యాణం
## అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహణ





**కోరుకొండ, మార్చి 19 ఆంధ్రపత్రిక :** చారిత్రక ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు బుధవారం నుండి అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం దత్తత దేవాలయంగా ఉన్న కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరుగుతాయి. బుధవారం మధ్యాహ్నం స్వామి వారి రథోత్సవం, రాత్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిదివ్య దంపతులకు, అదేవిధంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి కళ్యాణం వైఖానస ఆగమ పండితులు పాణింగిపల్లి పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో వంశపారంపర్య అర్చక స్వాములు పెదపాటి, పెద్దింటి, పెరవలి వార్ల స్వీయ పర్యవేక్షణలో పాంచాహినిక దీక్షతో శ్రీ వైఖానస ఆగమ శ్రీ వైష్ణవ సాంప్రదాయంగా అత్యంత వైభవంగా వంశపారంపర్య ధర్మకర్త ఎస్పీ రంగరాజ బట్టర్ , అన్నవరం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె రామచంద్ర మోహన్, డిప్యూటీ కమిషనర్ కోరుకొండ ఫెస్టివల్ ఆఫీసర్ డిఎల్వి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. స్వామివారి రథోత్సవం వేలాది మంది భక్తుల మధ్య సన్నాయి మేళం, కోలాటం, శక్తి వేషాలు, గరగన్రృత్యం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరుగుతుంది. 21వ తేదీ రాత్రి 9 గంటలకు గరుడ వాహనంపై గ్రామోత్సవం, 22వ తేదీ రాత్రి 7 గంటలకు స్వామివారి ముఖమండపంలో వేద పండితులు, ఉభయ వేదాంత పండితుల సమక్షంలో స్వామివారి సదస్యం, ఆంజనేయ వాహనంపై గ్రామోత్సవం, 23వ తేదీ శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రాత్రి 9 గంటలకు గజ వాహనంపై గ్రామం గ్రామోత్సవం, 24వ తేదీ రెండు పల్లకిలో శ్రీ లక్ష్మీనరసింహ వారిని, అనంత పద్మనాభ స్వామి వారిని శ్రీ చక్ర పెరుమాళ్ళు స్వామివారిలను గిరిప్రదక్షిణగా కోరుకొండ దేవుని కోనేరు వద్దకు తీసుకువెళ్లి, చక్ర తీర్థ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా రాత్రి స్వామివారి ఆలయం వద్ద ఉయ్యాల సేవ, అద్దపు సేవ ఘనంగా జరుగుతుంది. రాత్రి 9 గంటలకు శేష వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. 25వ తేదీ శ్రీ స్వామివారికి ద్వాదశ ప్రదక్షిణలు, నివేదనలతో, వివిధ రకముల ప్రసాదములతో, పండ్లతో, విశేష పుష్పాలంకరణతో శ్రీ పుష్పయాగం నిర్వహిస్తారు. ఈసందర్భంగా స్వామివారిని పవళింపు సేవలో భక్తులు చూసి తరిస్తారు. ఈకార్యక్రమంతో కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి.

# మహాదాత విరియాల
# వెంకటరెడ్డి పంతులు

## కోరుకొండ సత్రంలో యాత్రికులకు అన్నదానం



**కోరుకొండ, మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి కళ్యాణమహోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు స్థానిక విరియాల వెంకట రెడ్డిపంతులు సత్రంలో మహా అన్నదానం నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మండలంలోని కోటికేశవరం గ్రామానికి చెందిన మహాదాత, అభినవ దానకర్ణుడు విరియాల వెంకటరెడ్డి పంతులు 1918లో కోరుకొండలో 9404 చదరపు అడుగులలో, ప్రస్తుతం ఉన్న రెడ్డి పంతులు సత్రం నిర్మించి, భవన ఆవరణతో పాటు, సుమారు 150 ఎకరాల భూమిని దాత రెడ్డిపంతులు ఉదారంగా దానం చేసారు. ఎంతో ఉన్నత ఆశయంతో చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీకోరుకొండ నరసింహస్వామి వారి ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే తీర్థయాత్రికులకు సేవ చేసే ఉద్దేశ్యంతో అన్నదానం నిర్వహించేందుకు భూమిని, కోరుకొండలో సత్రం నిర్మించి ఇచ్చారు. అయితే అప్పటి నుండి కొంతకాలం ఏడాది పొడుగునా అన్నదానం నిర్వహించే వారని తెలుస్తుంది. ప్రస్తుతం కళ్యాణ మహోత్సవాల ఐదు రోజులు మాత్రమే ఈసత్రంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం కాలువల నిర్మాణం,ఇళ్ల స్థలాలకు భూ సేకరణలో కొంతమేరకు భూమి తీసుకోగా, నేటికీ గోకవరం, కోరుకొండ మండలాల్లో గాదెలపాలెం, నల్లగొండ, గాదరాడ, కోరుకొండ, జంబుపట్నం గ్రామాల్లో ప్రస్తుతం 123 ఎకరాల 53 సెంట్లు సత్రం భూమి కలిగి ఉంది. దీనిపై వచ్చే ఆదాయంతో ప్రతి ఏట కళ్యాణ మహోత్సవాలు ఐదు రోజులు అన్నదానం నిర్వహించడం జరుగుతుంది. ఈసత్రం భూమి ఆవరణలో ఎదురుగా ఆరు షాపులు ఉండగా, నాలుగు షాపులు కోర్టు పెండింగ్లో ఉండటంతో కేవలం రెండు షాపుల నుండి మాత్రమే అద్దె లభిస్తుంది. అదేవిధంగా కళ్యాణ మండపం పైన ఆదాయం లభిస్తుంది. ఉత్సవాల మొదటి రోజు, చివరి రోజు పెద్ద సంఖ్యలో భక్తులు సత్రంలో జరిగే అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తారు. మధ్య మూడు రోజుల్లో సాధారణంగా భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తారు. రెడ్డి పంతులు సత్రం ఆరంభంలో ఇచ్చిన ఆవకాయ జాడీ సైతం ఇప్పటికీ ఈఆవరణలో కనిపిస్తుంది. గత ప్రభుత్వ హయంలో పుష్కరాల సమయంలో ఆనాటి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఈ సత్రం ఆవరణలో కళ్యాణ మండపం నిర్మించారు. ఇక్కడనుండే సత్రం అధికారులు పాలనాపరమైన కార్యకలాపాలు నిర్వహిస్తారు. ఈసందర్భంగా కార్యనిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ మాట్లాడుతూ, తీర్థమహోత్సవాల సందర్భంగా ఐదు రోజులపాటు విశేష అన్నదానం నిర్వహిస్తామని తెలియజేశారు. ఎంతమంది భక్తులు వచ్చినప్పటికీ, ఏలోటు లేకుండా అన్నదానం జరుగుతుందని తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.

# నష్టపోతున్న మత్స్యకారులకు సమాచారం అందించని ఓఎన్జిసి

## వారిని మోసం చేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి
## - మాజీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ, మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** ఓఎన్జిసి సంస్థ కాకినాడ సముద్రపు ప్రాంతంలో నిర్వహిస్తున్న చమురు నిక్షేపాల వెలికితీతపై చేపడుతున్న సిస్మిక్ సర్వేకు సంబంధించి సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు సమాచారం అందించకుండా కేవలం అధికార వైసీపీ నాయకులతో సమావేశం నిర్వహించి మత్స్యకారులను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆరోపించారు.
ఏటిమొగ, దుమ్ములపేట, పర్లవపేట ప్రాంత బోటు ఓనర్స్కు సమాచారం అందించకుండా కేవలం అధికార పార్టీ నాయకులతో జిల్లా అధికారులు నిర్వహించిన సమావేశంపై బోట్ ఒనర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మంగళవారం కొండబాబు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగా జిల్లా అధికారులు ఎవరూ కలెక్టర్ కార్యాలయంకు రాకపోవడంతో బాధిత మత్స్యకార వర్గాలతో కలెక్టర్ కార్యాలయంలో అధికారులు వచ్చేవరకు వెళ్లేది లేదని బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టగా మధ్యాహ్నం డిఆర్ఓ డి తిప్పేనాయక్ వచ్చి ఓఎన్జిసి ప్రతినిధులు, మత్స్యకార వర్గాలు బోటు ఓనర్స్తో మరల సమావేశం నిర్వహిస్తామని కొండబాబుకు తెలియజేశారు.
ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లా తీర ప్రాంతంలో ఓఎన్జిసి సంస్థ చేపడుతున్న చమురు నిక్షేపాల వెలికితీత కారణంగా సముద్ర తీరంపై ఆధారపడుతున్న మత్స్యకారలు తమ జీవనోపాధిని కోల్పోయి తీవ్ర నష్టం జరుగుతుండగా, జిల్లా అధికారులు ఓఎన్జిసి ప్రతినిధుల సమక్షంలో బాధిత మత్స్యకార వర్గాలతో సమావేశాలు నిర్వహించకుండా కేవలం అధికార పార్టీ వైసీపీ నాయకులతో సమావేశాలు నిర్వహించి మత్స్యకారులు మభ్యపెట్టి మోసం చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 11న జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో మత్స్యకారులకు జరుగుతున్న నష్టంపై ఓఎన్జిసి సంస్థ మత్స్యకారులకు అందించే నష్టపరిహారంపై త్వరలో మళ్లీ సమావేశాలు నిర్వహించి మత్స్యకారులకు న్యాయం చేస్తామని తెలిపినా జిల్లా కలెక్టర్ కేవలం వైసీపీ నాయకులతో సమావేశాలు నిర్వహించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కోనసీమ , కాకినాడ జిల్లాల సముద్ర ప్రాంతంలో ఓఎన్జిసి, రిలయన్స్ సంస్థలు చేపడుతున్న చమురు నిక్షేపాల వెలికితీత కారణంగా జీవనోపాధిని కోల్పోయిన మత్స్యకార ప్రాంత కుటుంబాలకు అందించే నష్టపరిహారాన్ని గత ఐదు సంవత్సరాలు కాలంగా మత్స్యకారుల శ్రమను జగన్ రెడ్డి అండతో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వెయ్యి కోట్ల రూపాయలను దోచుకున్నాడని మరలా కాకినాడ తీర ప్రాంతంలో ఓఎన్జిసి సంస్థ చేపడుతున్న చమురు నిక్షేపాల నష్టపరిహార సొమ్మును కూడా దోచేయడానికి ఉద్యమాల పేరుతో మత్స్యకారులను మభ్యపెట్టి కుత్ర రాజకీయాలు చేస్తుండగా దానికి జిల్లా అధికారులు సహకరించడం దారుణమని కొండబాబు పేర్కొన్నారు. చమురు నిక్షేపాల వెలికితీత కారణంగా నష్టపోతున్న బాధిత మత్స్యకార గ్రామాలకు వెంటనే నష్ట పరిహారం అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని వనమాడి కోరారు.
ఈ కార్యక్రమంలో బోటు ఓనర్స్ ప్రతినిధులు సంగాని నాగేశ్వరరావు, మల్లాడి రాజు,వనమాడి కోయరాజు, రేకాడి లోవరాజు, ఎరుపిల్లి రాము, చోడిపిల్లి సతీష్, మూగు రాజు, చిరంజీవి, కొప్పాడి సత్యనారాయణ, సీతారాం, కొంపెల్ల రాంబాబు, సంగాని రామకృష్ణ, పంతాడి కామేష్, తుమ్మల రమేష్, కొప్పాడి ధనంజయ్, రేకాడి ఆంజనేయులు, పంతాడి శ్రీను, సంగాని బుజ్జి, కాటాడి శ్రీను, అరదాడి శివ, సంఘాని నాగూర్, ఎరిపిల్లి అబ్బాయి, మాదే ఆంధ్రియ, ఎరిపిల్లి సింహాద్రి, కొయ్యా తాతారావు, ఓలేటి పాండురంగ, అంగాడి దుర్గారావు, పేర్ల మహేష్, ఓలేటి పాండు రంగ, కుందే సత్తిబాబు, కొర్లయ్య, వాడమొదల పైడిరాజు, మల్లాడి ఏడుకొండలు, కొంద్రు తాతారావు, సీరం చిన్న, వనమాడి ధర్మారావు, ఎరిపిల్లి సత్తిబాబు, పొట్టి ఉప్పల తాత, సంగాని లక్ష్మణ్, కృష్ణ, గంపల లక్ష్మణరావు, చెక్క ఈశ్వరరావు, తాతారావు, కామాడి సుబ్బారావు, గద్దేపల్లి సత్తిబాబు, పెద్దబాబు, మల్లి, చీకట్ల బుజ్జి, చొక్కా గిరి, బొద్దు శివాజీ, పాలెపు శ్రీను, కొర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో
# సత్తా చాటిన సాయి దీప్తి విద్యార్థులు

**మామిడికుదురు, మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** ఈ నెల 18న నందిగామలో జరిగిన జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో నగరం సాయి దీప్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఆ ఛాంపియన్షిప్ లో తమ విద్యార్థులు కొంబత్తుల రోషణ్, ఆకుమర్తి నవినాష్, మడిమెట్ల అభిషేక్, ఉంద్రాజ వరపు పూజశ్రీ, జక్కంపూడి నాగ శ్రీకర్, బిక్కిన రేష్మా మన్మిత, చింతా కళ్యాణి, శీలం కార్తిక్ వెంకట సాహి, తాడి వర్ధబాబు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుబ్బల మౌనిక మంగళవారం చెప్పారు. స్థానిక టైగర్స్ కుంగ్ ఫూ కరాటే మాస్టారు మట్టా శ్రీను శిక్షణలో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో రాణించిన విద్యార్థులను, వారిని అన్ని విధాలా ప్రోత్సాహిస్తున్న పాఠశాల సిబ్బంది ని దీప్తి విద్యా సంస్థల అధినేత డి.వి.వి.సత్యనారాయణతో పాటుగా ప్రిన్సిపాల్ జక్కంపూడి శివ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు బొమ్మిడి ధర్మ అభినందించారు.

# ధాన్యం కొన్నారు...
# సొమ్ములు ఇవ్వడం మరిచారు..?

## రైతులకు భరోసా ఇవ్వలేని రైతు భరోసా కేంద్రాలు..?
## పంట చేతికి రావడానికి 4 నెలలే..?
## ప్రభుత్వం నుంచి సొమ్ములు ఎన్ని నెలలో..?
## అధికారులు కరుణించి డబ్బులు ఇవ్వండి.. స్వామి..!



**వి.ఆర్.పురం మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** పంటలు పండించటానికి ఎన్నో కష్టాలు తప్పవని తెలిసిన కూడా రైతు లాటరీ లాంటి వ్యవసాయం చేస్తున్నాడు. కాలం కలిసి వచ్చి వేసిన పంటలు చేతికి వచ్చి సొమ్ములు చేసుకుందాం. అనుకోని ధాన్యం అమ్మితే నాలుగు నెలల కాలం జరిగిన సొమ్ములు చేతికి రాలేదు. ధాన్యం కొనుగోలు చేసిన వారు దళారులు కాదు ప్రభుత్వం..? ఇవ్వలేదని నింద రాకుండా కొందరికి ఇచ్చి మిగిలిన వారికి చిన్న చీటిలు చేతిలో పెట్టారు.నాలుగు నెలలు కావస్తున్నా ధాన్యం డబ్బులు చెల్లించలేదని రైతులు మీడియా సమావేశంలో అవేదన వెల్లడించారు.. రైతు భరోసా కేంద్రాలు పేరుకే ఉన్నాయి తప్ప.వాటి వల్ల నిరుద్యోగుల కు ఉద్యోగాలు వచ్చాయి ఏమో గాని ..? రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదు కొనుగోలు చేసిన ధాన్యానికి ఇప్పటి వరకు డబ్బులు రాక రైతులు లబోదిబోమంటున్న వారి సొమ్ములు వాళ్ళ కు ఇప్పించిన అధికారులు లేరు..?ధాన్యం కొనగోలు కేంద్రాలలో అమ్మి నాలుగు నెలలు కావస్తోంది .మండలం లో రెండు కేంద్రాలు ఉండగా పెద్దమట్టపల్లి కేంద్రంలో 9వందల టన్నులు రేఖపల్లి కేంద్రంలో 535 టన్నులు, మొత్తం 14 వందల టన్నుల35 క్వింటాలు ధాన్యంకు ఆయా గ్రామాల రైతులకు డబ్బులు పెండింగ్ డబ్బులు రావాలి సుమారు నవంబర్ నెల 25 నుండి వరి అమ్మిని రైతులకు ఇంతవరకు వారికి డబ్బులు రాక ఎప్పుడూ ఇస్తారో అని రైతాంగం ఎదురు చూస్తున్నారు.దూది. రత్తమ్మ మొద్దులగూడెం గ్రామం అమ్మిన ధాన్యం డబ్బులు లేవు పెట్టుబడులు పెట్టీ పంట వేసి అమ్మితే నాలుగు నెలలు కావస్తున్నా మాకు సంభందిత అధికారులు డబ్బులు చెల్లించడం లేదు డబ్బులురాకఅవస్థలుపడుతున్నాంమాబాధలు ఆలకించి వెంటనేడబ్బులుచెల్లించాలని కోరుతున్నారు.

# నరసన్న ఉత్సవాలకు అంకురార్పణ

## దేవుని కోనేరు వద్ద పుట్టమన్ను సేకరణ



**కోరుకొండ, మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీ లక్ష్మినరసింహస్వామివారి ఉత్సవాలకు గురువారం సాయంత్రం దేవుని కోనేరు వద్ద విశ్వక్సేన పూజ నిర్వహించారు. దేవుని కోనేరు వద్ద పుట్టమన్ను తీసుకువచ్చే కార్యక్రమం లో భాగంగా అంకురార్పణ, ధ్వజా రోహణం కార్యక్రమాలు నిర్వహించా రు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎస్ పి రంగ రాజభట్టర్, అన్నవరం దేవస్థానం సూపరిండెండెంట్ శివ సమక్షంలో వైఖానస ఆగమ పండితులు పాణింగిపల్లి పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు పెదపాటి గిరిధర్, నాగు తదితరులు పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హేమసుందర్రావు, పుణ్యమూర్తులు కృష్ణమూర్తి, యెజ్జు ఉమాపార్వతీశం, వైస్సార్సీపీ నాయకులు తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, బొండాడ చందు, కటకం బాబ్జి, శ్రీరంగం శ్రీను, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# దారి మళ్ళిన మత్స్యకారుల
# ఆర్థిక సహాయంపై విచారణ చేపట్టాలి



**కాకినాడ, మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** ఓఎన్జిసి సంస్థ సముద్ర గర్భం నుండి చేపట్టిన చమురు, సహజవాయువు వెలికితీతలో కాకినాడ నుండి కోనపాపపేట వరకు తీరం మీద ఆధార పడిన మత్స్యకారులు వారి ఉపాధి వేట కోల్పోగా ఆ సంస్థ అందించిన ఆర్థిక సహాయం కోల్పోయినందున జ్యూడిషియల్ విచారణ నిర్వహించాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. గడచిన 14 ఏళ్ళలో నెలకు 11వేల వంతున 10వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందగా కాకినాడ తీరం నుండి కోనపాపపేట వరకూ వున్న తీర ప్రాంత ఆధారిత మత్స్యకార పౌరులకు లభించాల్సిన వెయ్యి కోట్ల రూపాయల సహాయం ఎందుకు లభించలేదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు మంగళవారం ఓ ప్రకటనలో ప్రశ్నించారు. సంస్థ ఆర్థిక సహాయ పంపిణీ నిర్వహణపై జ్యూడిషియల్ విచారణ జరిగితే వచ్చే నష్టం ఏమీ వుండదని నష్ట పోయిన మత్స్యకార పౌరులకు న్యాయం జరుగుతుందని రమణరాజు పేర్కొన్నారు. తక్షణమే మత్స్యకారులకు న్యాయం చేయాలని రమణరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# గర్భిణి -బాలింతలకు అవగాహన సదస్సు



**ఐ.పోలవరం.మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** గుత్తెనదీవి సెక్టార్ పరిధి జి.వేమవరం గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్ననల్లవారి మెరకలో ఉన్న 311నెంబర్ గల అంగన్వాడీ కేంద్రం వద్ద మంగళవారం పౌష్టికాహారం గురించి గర్భిణి,బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐ.సి.డి.ఎస్ విస్తరణ అధికారి జె.మీనాక్షి హాజరైనారు,అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార సరుకులను ప్రదర్శించారు.అంగన్వాడీ ఇచ్చే పోటి ఫైడ్ రైస్ గురించి పోషకవిలువలు కోసం తల్లులకు వివరించారు.సీమంతాలు,అన్న ప్రసన్న,అక్షరా బ్యాసం నిర్వహించారు. సెంటర్లకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని పక్కదారి పట్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మై స్వీట్ డేస్ ఇస్తానని అధికారి సున్నితంగా హెచ్చరించారు.కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి.ఆర్ ప్రియాంక,బి బేబి రాణి,ఎ.లక్ష్మి,ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

# వైసిపి నుండి 21 కుటుంబాలు టీడీపీ చేరిక



**చింతూరు మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** చింతూరు మండలం చట్టి గ్రామం గొల్ల గుంపు నుండి 21 కుటుంబాలు వైసిపి విడిచి టిడిపిలో చేరినట్టు చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు తుర్రం చిన్న ముత్తయ్య, మండల కమిటీ సభ్యులు తుర్రం బాబురావు, బిసి సెల్ అధ్యక్షులు ఆకోజి నూక చారి, గడ్డం సురేష్, సల్మాన్ రాజు, రామారావు ,కుంజా బాలకృష్ సోయం రవి ,శ్యామల వినోద్ గ్రామస్తులు సోయం సుబ్బయ్య బోజ్జమ్మ ,నాగుల రమేష్, తుర్రం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపుమండలాలకు
# ఐదేళ్లుగా అరచేతిలో వైకుంఠం...?

## యేటా నట్టేట ముంచుతున్నందుకా నాయకులను యెంచుకోవాలి
## ప్రయోజనం రాష్ట్రానికి ..పాపం మాకు.
## దిక్కుతోచని జనం-వలస పక్షులుగా మారిన దైన్యం.
## ప్రకటిత పరిహారం అందేదెన్నడు-బ్రతుకు బండి కదిలేదెన్నడు
## - జీవన భారం తగ్గేదెన్నడు



**వి.ఆర్.పురం మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** ఇవ్వవలసిన పరిహారం ఎవ్వడు ఇవ్వలేదు..అధికారంలో లేనప్పుడు నిర్వాసితుల కష్టాలు కనబడతాయి. అధికారంలోకి రాగానే కళ్ళు మూసుకొని పోతాయి .ప్రజల ను ఉద్ధరించే ప్రజా నాయకులు పోయి దశాబ్దాల కాలం ఐయింది..రాజకీయనాయకులు పొట్టగొడుల్లా పుట్టుకొచ్చి వ్యవస్థను భ్రష్టు పట్టించిన. ఓటర్లకు తాయిలాలు కావాలిగాని తమ వారసుల భవిష్యత్ గురించి ఏమాత్రం ఆలోచనలు లేని కొత్త రకం ఓటర్లు తయారై ఎన్నికలు అంటే తమ జీవితాన్ని ప్రభావితం చేసే ఆర్థిక సామాజిక మార్పుకోసం అని అనుకునే వారు మృగ్యమైపోయారు... ముంపుమండలాల లో ఓటర్లు టీడీపీ పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని. స్వల్ప 8000 వేల మెజార్టీతో గెలిచిన వైసీపీని 38 వేల ఓట్లతో బారి మెజారిటీ తో గెలిపించారు.. వీళ్ల సర్వేలు లెక్కలతోనే ఐదు ఏళ్ళ కాలంలో నిర్వాసితులకు అరచేతిలో వైకుంఠం చూపించారే తప్ప ఎక్కడ వేసిన నోటిఫికేషన్ అక్కడే వుంది. ముంపుమండలాలకు జగనన్న చేయి అందిస్తా అని చెప్పి మొండి చేయి చూపించారు. విజన్ ఉన్న బాబు కూడా పరిహారం చెల్లింపు విషయం లో చేసింది ఏమీ లేదు..నిర్వాసితులు ఉపయోగం లేని నేతల ను పార్టీ లను ఎన్నుకోవడం అవసరమా..? మొన్నటి వరదల్లో పరామర్శించిన ముఖ్యమంత్రి కేంద్రం సహాయం చేయాలి తప్ప నేను ఏమి చేయలేను అని వక్కనించారు.పోలవరం నిర్వాసితుల పరిహారం గురించి కేంద్రాన్ని అడగవలసిన స్థానిక పార్లమెంట్ సభ్యురాలు ఒక్కసారి కూడా వీరి గురించి ఎక్కడ ప్రస్తావించిన దాఖలాలు లేవు.. ఆఖరికి పార్లమెంట్ సమావేశాల్లో కూడా ..? రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నికైన ఎమ్మెల్యే లు ముంపు గ్రామాలకు నోటిఫికేషన్లు తప్ప ఏం చేశారు. నోటిఫికేషన్లు 5లక్షల కు జి.ఓ లు దేనికి ప్రజల కష్టాలు పట్టని నేతలనుపనికిరాని నేతల ను ఎన్నుకోవడం ఎందుకు .. కొత్తగా ఆలోచించి ముంపు మండలాల ప్రజలుఎన్నికలను బహిష్కరించి తమ నిరసన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు తెలియజేయాలి..చేయగలమా కుహనా రాజకీయ నాయకుల మాటలకు మోసపోవడంలో మనం మునిగితెలుతున్నాం.. మనకు కనువిప్పు కలిగి కనిపించే నోటా బటన్ నొక్కి మనల్ని మనం గెలిపించు కోవాలి. ఆలోచించండి

### సింహ వాహనంపై
## ఊరేగిన మలయప్ప స్వామి..



**సోమల, మార్చి 19,ఆంధ్రపత్రిక:** చిత్తూరు జిల్లా ,పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని అవుల పల్లి లో టి.టి.డి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 3 వరోజు సందర్భంగా ఉదయం స్వామి వారి అభిషేకాలు,హోమాలు పూజలు నిర్వహించారు. పూజానంతరం భక్తులు కు తీర్థప్రసాదాలు అందజేశారు.సాయంత్రం శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సింహ వాహనంను పుష్పాలుతో,విద్యుత్ దీపాలతో,మంగవాయిద్యాల మధ్య గ్రామంలో ఊరేగించారు.భక్తులు మంగళ హారతులుతో స్వామి వారికి అర్పించి మొక్కలు తీర్చుకొన్నారు.

## ఓటు విలువ తెలుసుకో భవిష్యత్‌ను కాపాడుకో..

**రాజోలు, మార్చి 19(ఆంధ్ర పత్రిక):** రాజోలు గ్రామంలో ఎన్ని కల కమిషన్ మార్గదర్శకాలు అనుస రించి ఓటర్లను చైతన్య పరిచే విస్తృత ప్రచారంలో భాగంగా వచ్చే ఎన్నికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో పోలింగ్ శాతం పెంపే లక్ష్యంగా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడు తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్ వెల్లడించారు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ నేతృత్వం లో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కింద ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం గత ఎన్నికలలో.స్వీప్ చేపట్టిన అవగా హన కార్యక్రమాల ఫలితంగా ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. అంద రూ ఓటు హక్కు వినియోగిం చుకోవాలని సాధారణ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విలువైన ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేయడంలో భాగస్వామ్యం కావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయడమే ఎన్నికల ఈ ప్రచార వాహన




ముఖ్య ఉద్దేశమన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాల ప్రకారం స్వీప్ కార్యక్రమా లను నిర్వహిస్తున్నామని తెలిపారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శిస్తూ జిల్లాలోని ప్రతి నియోజ కవర్గంలో తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సిద్ధం సభలో పాల్గొన్న
## 16 మంది వాలంటీర్లు సస్పెండ్

**అమలాపురం, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ అంబాజీపేట మండల పరిధిలో మూడు గ్రామాలలో వైఎస్ఆర్ సిపి సిద్ధం ప్రచార సభలో పాల్గొన్న 16 మంది వాలంటీర్ల ను సస్పెండ్ చేస్తూ మంగళవారం అంబాజీపేట ఇన్ చార్జ్ ఎంపిడిఓ కెవిఎన్ బివివిఎస్ఎస్ఎస్ వి.లక్ష్మి ఆదేశాలను జారీ చేశారు. సస్పెండ్ చేయబడిన వాలంటీర్లు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా సంబంధిత హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళరాదని ఆదేశించారు. మూడు రోజుల లోగా వివరణ ఇవ్వాలని లేని ఎడల చర్యలు తీసుకొనబడునన్నారు. వాకలగరువులో గోగి వీర నాగ మురళికృష్ణ, మొసలపల్లి లో 5 మంది నాగాబత్తుల సౌమ్య, మానేపల్లి దేవిక, నూకపెయ్యి వెంకట సుధీర్, పితాని నాగలక్ష్మి, కాండ్రేగుల ఓంకార్, ఇరుసుమండ లో 10 మంది కాండ్రేగుల జయలక్ష్మి, వాసంశెట్టి శిరీష,చిల్లి శుభ శ్రీ,బుడితి దుర్గ,యనమదల మోహనకృష్ణ,రోళ్ళ రామకృష్ణ,గుబ్బల రాజీవ్,చిన్నం శిరీష,రాయుడు పల్లంశెట్టి,బండి కనకమహాలక్ష్మి లను సస్పెండ్ చేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం..

**మంత్రాలయం ఆదోని మార్చి 19(ఆంధ్రపత్రిక):** భారత ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నా మని ఆదోని ఎన్నికల అధికారి సబ్ కలెక్టర్ మరియు ఆదోని ఎన్నికల అధికారి శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ చాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మరియు సంబంధిత అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుపై అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదోని ఎన్నికల అధి కారి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 256.పోలింగ్ కేం ద్రాలు ఉండగా 26.రూట్ ఆఫీసర్లు మరియు సెక్టరల్ ఆఫీసర్లు నియమించడం జరిగిందన్నారు.ఆదోని నియోజకవర్గంలో 2.లక్షల 57.వేల 529.మంది ఓటర్స్ ఉన్నారు.వీటిలో పురుషులు ఒక లక్ష 27.వేల 798.మంది మహిళలు 1.లక్ష 29.వేల 682. ఉన్నాను థర్డ్ జెండర్ 49.మంది ఓటర్స్ ఉన్నారు. నియోజకవర్గంలో 26.రూట్స్ ఉండగా నలుగురు నోడల్ ఆఫీసర్స్ ని నియమించడం జరిగిందన్నారు.అందులో అర్బన్ 14.రూరల్ 12.ఉండగా అర్బన్ లో నోడల్ ఆఫీసర్స్ గా మున్సిపల్ కమిషనర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ ను నియమించడం జరిగిందన్నారు.రూరల్ ఎంపీడీవో మరియు ఈ ఆర్ డి ను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలును పటిష్టంగా అమలు చేస్తున్నామని ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా సంబంధిత అధికారులను ఉపేక్షించేది



లేదని స్పష్టం చేశారు.సీవిజిల్ యాప్ కు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని మరింత బలోపేతం చేసి యాప్ నుంచి వచ్చే ఫిర్యాదులకు 100.నిమిషాలలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా మని సబ్ కలెక్టర్ అన్నారు.ఎంసిసి ఎఫ్.ఎస్.టీ టీమ్ లు పర్యటిస్తు న్నాయన్నారు. ఎస్.ఎస్. టి ఎఫ్.ఎస్.టీ టీమ్ లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై 100. శాతం పూర్తిస్థాయి దృష్టి సారించి చర్యలు తీసుకుంటు న్నాయని అన్ని గ్రామ పంచాయతీలు గ్రామ సచివాలయాలు ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన బ్యానర్లు పోస్టర్లు స్టిక్కర్లు ఫోటోలను ఇతర క్యాలెండర్లు జెండాలను బస్టాండ్ రైల్వే స్టేషన్లలో రోడ్డు కి ఇరువైపులా ముఖ్య కూడలి ప్రాంతాల్లోని అన్ని హోర్డింగులను అధికారులు సంబంధిత ఏఆర్ఓలు ఎంపిడిఓ లతో మాట్లాడి తొలగించామని అన్నారు. ఎన్నికల కమిషన్ నియమించిన నిబంధనలను ప్రతి ఒక్క పార్టీ వారు పాటించి సహకరించాలని సబ్ కలెక్టర్ కోరారు.వీటిపై ఏదైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సబ్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ఖర్చులపై రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై ఎన్నికల వ్యయ అంచనా ఎన్నికల స్టెంట్ అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ నివృత్తి చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికలో పోటీ చేసే ప్రతి ఒక అభ్యర్థికి 40.లక్షల రూపాయల వరకు ఖర్చు చేయవచ్చు అన్నారు. ప్రతి ఒక్క ఖర్చుపై ఆడిటింగ్ మరియు మానిటరింగ్ జరుగుతుంద న్నారు.ఈ యెక్క విషయాన్ని ఎన్నికలో పోటీ చేసే ప్రతి ఒక్క అభ్యర్థి గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తశీసిల్దార్ హసీనా సుల్తానా మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి ఎలక్షన్ డిప్యూటీ తశీసిల్దార్ రామేశ్వర రెడ్డి ఎంపీడీవో విజయ్ శేఖర్ రావు డి ఎల్ పి ఓ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప రాజకీ య పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిసిటీ వేలకోట్లు ప్రజాధనం దుర్వినియోగం



**పి గన్నవరం, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తన పబ్లిసిటి పిచ్చి కోసం వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని.రాష్ట్రాన్ని 8 లక్షల కొట్లు అప్పులు చేసి దివాళా తీయించాడని కనుక రానున్న ఎన్నికల్లో జగన్ ను ఓడించాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు.మంగళవారం పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో జంగా గౌతమ్ పాల్గొని మాట్లాడారు.ప్రత్యేక హోదా అమలు చేయకుండా నరేంద్ర మోడీ రాష్ట్రానికీ తీరని ద్రోహం చేశారని.. కాంగ్రెస్ పార్టీ ఒక్కటే రాష్ట్రానికి 10ఏళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామని హామీ ఇస్తుంది అని చెప్పారు.రాష్ట్రం అర్ధిక సంక్షోభం నుంచి కోలుకోవాలి అంటే ప్రత్యేక హోదా అమలు కావాలని కనుక కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర రావు, ఎపిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస రావు, ఎపిసిసి ప్రధాన కార్యదర్శిలు మహమ్మద్ అరిఫ్. మాచవరపు శివన్నారయన, అసెంబ్లీ కన్వీనర్ వంటెద్దు బాబి, నాయకు లు ములపర్తి మోహన్ రావు, వడ్డి నాగేశ్వర రావు, మండల అధ్యక్షులు నెల్లి వెంకట రమణ, జోగేశ్వర రావు, వెంకట రామశాస్త్రి, అప్పన రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రబీకి సాగు నీటికి ఎటువంటి ఇబ్బంది లేదు

### గోదావరి డెల్టా సిస్టం, చీఫ్ ఇంజనీర్ సతీష్ కుమార్..



**రాజమహేంద్రవరం మార్చి 19(ఆంధ్ర పత్రిక):** గోదావరి డెల్టా సిస్టం పరిదిలో ఉమ్మడి తూర్పు గోదావరి మరియు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిది లో రబీ పంట కాలమునకు సాగు నీటికి ఎటువంటి ఇబ్బంది లేదని చీఫ్ ఇంజనీర్, గోదావరి డెల్టా సిస్టం ఆర్.. సతీష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరి నదిలో నీటి లభ్యత ప్రస్తుతం సమృద్ధిగ ఉన్నదని, .ఉభయగోదావరి జిల్లాల పరిధిలో సాగు నీటికి గాని, త్రాగునీటికి గాని, ఏవిధమయిన ఇబ్బంది లేదని తెలియ చేశారు. ఏ విధమైన ఇబ్బందులూ కలిగినచో ఈ దిగువ సూచించబడిన అధికారులను సంప్రదించ గలరని తెలియ చేశారు.

### సర్ సివి రామన్ స్కూల్‌ను
## 2024 బెస్ట్ స్కూల్‌గా ఎంపిక



**అమలాపురం, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ ఫౌండేషన్ అయినటు వంటి సుచిర్ ఇండియా ఫౌండేషన్ సర్ సివి రామన్ స్కూల్‌ను 2024 బెస్ట్ స్కూల్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామినేషన్స్‌లో సర్ సివి రామన్ విద్యార్థులు అత్యుత్త మ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రధమ స్థానాలను కైవసం చేసు కోవడంతో ఆంధ్రప్రదేశ్ లో సివి రామన్ స్కూల్ కు బెస్ట్ స్కూల్ అవార్డును ప్రకటించారు. సర్ సి.వి. రామన్ విద్యార్థిని కత్తుల సౌమ్య యంగ్ జీనియస్ అవార్డును, స్టేట్ సెకండ్ థర్డ్ అవార్డులను బి.ధృతి, ఏ నరసింహ గెలుచుకున్నారు .ఏప్రిల్ 4న హైదరాబాదు సత్య సాయి నిగ మగమం ఆడిటోరియంలో బెస్ట్ స్కూల్ అవార్డును స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు అందజేశారు. ఆజాద్ నాగసుధా కొండ మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల ను నేడు ఉన్నత స్దితికి తీసుకురావడంలో సర్ సి వి రామన్ ఎంతో కృషి చేసింది అని ఇంకా ముందు ముందు మరిన్ని అవార్డులు రావాలని కోరుకుంటూన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి ఆజాద్ నాగ సుధా కొండలరావు (కొండ), కర్నిడి ప్రభ, వేణు గోపాల రావు సర్ సివి రామన్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సత్కరించారు. ఈ కార్యక్రమం కర్నిడి ప్రభ, కొత్తపల్లి వంశి తదిత రులు పాల్గొన్నారు.

### యువతిని మోసగించిన కేసులో
## 7 సంవత్సరాలు జైలు శిక్ష

**అమలాపురం, మార్చి 19, ఆంధ్ర పత్రిక:** అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్, పేరూరు గ్రామ పరిధి లో బాధితురాలిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకముగా అనుభవించి, . ఆర్. పి . ఎఫ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం వచ్చిన పిదప కట్నం ఆశించి, పెళ్లిచేసుకోకుండా మోసం చేసిన కేసులో ముద్దాయికి ఏడిజే కోర్ట్ క్రైమ్ యగైనెస్టు ఉమెన్, రాజమహేంద్రవరం వారు 7 సంవత్సరాలు జైలు శిక్ష, 5 వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్పీ శ్రీధర్ తెలిపారు. అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. క్రిస్టోఫర్ తెలిపిన వివరాల ప్రకారం అమలాపురం మండలం పేరూరు గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని ముద్దాయి అయిన పరమట వెంకటేశ్వర దొరబాబు అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామనికి చెందిన యువతిని ప్రేమిస్తున్నాను అని వెంటపడి, నమ్మించి శారీరకముగా అనుభవించి, ఆ క్రమములో సి. ఆర్. పి . ఎఫ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం వచ్చిన పిదప కట్నం ఆశించి, బాధితురాలిని మోసం చేసి వేరొక పెళ్లి చేసుకోవడానికి సిద్దపడ్డాడు. విషయమై తెలిసి బాధిత అమ్మాయి ది.వి. 17/01/2019 వ తేదీన పిర్యాదు ఇవ్వగా అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో నిందితుడు పరమట వెంకటేశ్వర దొరబాబు అతని కుటుంబ సభ్యులపై అప్పటి స్టేషన్ సి. హెచ్.శ్రీరామ కోటేశ్వరరావు 20/2019 బ/o 417, 376 34 .4 గా కేసు నమోదు చేసి జి.సురేష్ బాబు దర్యాప్తు చేసి, ముద్దాయి పరమట వెంకటేశ్వర దొరబాబు సి.ఆర్.పి.ఎఫ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్న సమయములో పర్మిషన్ తీసుకొని అరెస్ట్ చేసి రిమాండుకు పంపంపాన్నారు. దర్యాప్తు పూర్తి చేసి తగిన ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేసినారు. గౌరవ కోర్ట్ క్రైమ్ యగైనెస్టు ఉమెన్ కోర్ట్, రాజమహేం ద్రవరం వారు ట్రయిల్ జరపగా, అడిషనల్ పిపి మారిశెట్టి వేంకటేశ్వర రావు ప్రాసీక్యూషన్ తరుపు వాదనలు వినిపించగా, వాదోపవాదనల అనంతరం నేరం ఋజువు కావడంతో గౌరవ కోర్ట్ క్రైమ్ యగై నెస్టు ఉమెన్ కోర్ట్ జడ్జి వై.బెన్నయ్య నాయుడు నిందితుడుకి 7 సంవత్సరాలు జైలు శిక్ష రూ.5,000/- జరిమానా విధించినట్లు తెలిపారు.డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసిమ జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ మాట్లాడుతూ మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని, చట్ట పరమై న చర్యలు కఠినముగా ఉంటాయి అని హెచ్చరించారు. అప్పటి స్టేషన్ ధర్యాప్తు ఇన-స్పెక్టర్లు సి.హెచ్. శ్రీరామ కోటేశ్వరరావు, జి.సురేష్ బాబు లను, ప్రాసీక్యూషన్ తరుపు పటిష్టమైన వాదనలు వినిపించిన అడిషనల్ పిపి మారిశెట్టి వేంకటేశ్వర రావు, ట్రయల్ నందు కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ జి.సురేష్, సిబ్బందిని ఎస్పి ఎస్ శ్రీధర్ అభినందించినారు.

# చారిత్రక ప్రసిద్ధి ఉన్న క్షేత్రం కోరుకొండ ఆలయం

**కొండపై కొలువైన కోరుకొండ నరసింహుడు**
**చారిత్రక శిల్పకళా సంపద అద్భుతం**
**కోరిన కోర్కెలుతీర్చేస్వామిగా భక్తుల విశ్వాసం**

**కోరుకొండ, మార్చి 19 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ శ్రీలక్ష్మీనర సింహ స్వామివారి దేవస్థానం చారిత్రక క్షేత్రంగా గుర్తింపు ఉంది. ఈక్షేత్రం క్రీ.శ 1303 నాటిదని అప్పటి శాసనాలలో స్పష్టమ వుతుంది. ఈక్షేత్రం పేరు తెలుగు భాషలో 'కోరు' అంటే కోరిక 'కొండ' అంటే పర్వతం అనే పదాల నుండి ఉద్భవించింది. కనుక దీనిని కోరదగిన పర్వతం లేదా దేవుడు తన భక్తుల విన్నపాలను తక్షణమే విని వారి కోరికలను తీర్చే పుణ్యక్షేత్రం అని, కోరిన వరాలు ఇచ్చే స్వామి వెలసిన కొండ కనుక " కోరుకొండ" అని పేరు వచ్చింది. మహాకవి శ్రీనాథుడు తన కవిత్వంలో ఈకోరుకొండ "వేదాద్రి" అని భగవంతుడిని ప్రార్థించాడు. పరాశర మహర్షి తపస్సు వలన ఈశిఖరానికి " పరాశరశైలం " అని ," పరాశరగిరి" అని పేర్లు కూడా ఉన్నాయి. పరాశరమహర్షి తపస్సుకు మెచ్చి ఆయ న కోరిక మేరకు స్వామి లక్ష్మీదేవి సమేతంగ శ్రీలక్ష్మీనరసింహునిగా ఇక్కడ వెలిసారు. కొండపైన స్వామి స్వయంభూ కాగా కొండ దిగువన ఉన్న స్వామివారిని పరాశర మహర్షి ప్రతిష్టించారు. ఈకొండకు పారిజాతగిరి, కోనగిరి అనే పేర్లు కూడా ఉన్నాయి. కోరుకొండ క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మి నారసింహ స్వామి దేవాల యం ఎంతో ప్రసిద్ధి చెందిన వైష్ణవ క్షేత్రం. ఈఆలయం రాజ మండ్రికి 20 కి.మీ, కాకినాడకు 60 కి.మీ. దూరంలో ఉంది. ఈక్షేత్రంలో ఆయన ఎల్లప్పుడూ తన భార్య అయిన లక్ష్మీదేవితో కలిసి ఉంటాడు కాబట్టి 'సాత్విక నరసింహ' అనే పదంతో పిలవబడుతు న్నారు. ఇక్కడి పుష్కరిణిని స్వామి తీర్థం అని పిలుస్తారు. అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి. ఒకే ప్రదేశంలో రెండు దేవాల యాలు ఉన్నాయి. ఆలయ విగ్రహాలలో స్వయంబు ఒకటి అదేవిధం గా మరొక ఆలయ విగ్రహం స్థాపించబడింది. శ్రీ లక్ష్మి





నరసింహ స్వామి వారు ఇక్కడ స్వయంభుగా వెలసి భక్తుల కోరికలు నేరవేరు స్తున్నారు. 14 వ శతాబ్దంలో నిర్మించిన ఈ దేవాలయం ఎంతో అద్భుతమైన శిల్పకళతో ఉంటుంది. ఇక్కడ ప్రత్యేకత ఏంటంటే కొండపై ఉన్న దేవాలయాన్ని చేరుకోవడానికి సుమారు 615 మెట్లు ఎక్కాలి. ప్రతిమెట్టు లంబకోణ ఆకృతిలో ఉండటం వల్ల, కొండ వాలు తక్కువగా ఉండటం వల్ల పైకి ఎక్కడం కొంచం కష్టతరమే. ఈఆలయం ద్వాపర యుగం నాటిదని చరిత్ర మనకి చెబుతోంది. ప్రస్తుతం ఆలయ పాలన వ్యవహారాలను అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం పర్యవేక్షిస్తుంది.

**చారిత్రక నేపథ్యం:** మంచి కొండ రెడ్డిరాజులు క్రీ.శ. 1325, 1395 మధ్య కోరుకొండను రాజధానిగా చేసుకుని 70ఏళ్లు పరిపాలిం చారు. కోరుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దివ్య క్షేత్రంగా దీనిని తీర్చిదిద్దారు. 1340, 1370 మధ్య రాజైన ముమ్మిడి నాయకు డు శ్రీరంగంలోని వైష్టవ గురువుల శిష్యరకం చేసి, శ్రీరంగం నుంచి పరాశర బట్టర్ వంశీకులను కోరుకొండకు రప్పించి స్వామివారి ఆలయనకు ధర్మకర్తగా నియమించారు.

**ఆలయ నిర్మాణం:** ముమ్మిడి నాయకుడు భార్య లక్ష్మీదాసి గొప్పవైష్టవ భక్తురాలు. ఆమె కీ.శ. 1353లో కొండపైన దేవాలయ నిర్మాణం, జీర్ణోద్దరణ చేసినట్లు శిలాశాసనాలు ఉన్నాయి. కొండపైన సుమారు 10 సెంట్లు వైశాల్యం గల కొండ శిఖరం మీద ఈ దేవాలయం నేటికీ చెక్కుచెదరకుండా ఉంది. కొండదిగువన మరొక పెద్దదేవా లయాన్ని నిర్మించి కొండ ఎక్కలేని భక్తుల కోసం స్వామివారిని ప్రతిష్టించారు. కోరుకొండ కొండపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారు కృతయుగంలోనే స్వయంవ్యక్త స్వయంభూగా ఆవిర్భవించినట్లు బ్రహ్మాండ పురాణం చెబుతుంది. లక్ష్మీ సమేత నరసింహస్వామి స్వయంభూ విగ్రహం 9 అంగుళాల ఎత్తులో కోరుకొండ కొండపై ఉత్తరాభిముఖంగా ఉంది. స్వామి దర్శనానికి కొండపైకి వెళ్లిన భక్తులకు కర్పూరం వెలుగులో అర్చక స్వాములు స్వామివారి విగ్ర హాన్ని చూపిస్తారు. ముఖమండపంలో లక్ష్మీదేవి విగ్రహం ఉంది. ద్వా రానికి ఇరువైపులా ముమ్మిడి నాయకుడు అతని భార్యలక్ష్మీదాసి విగ్ర హాలు ఉన్నాయి. కొండపైనా ఆవరణలో వైకుంతనాధుని ఆలయం ఉంది. ఫాల్గుణ మాసంలో స్వామి వారి కల్యాణోత్సవం జరుగు తుంది. కృష్ణాష్టమి, ఉగాది, ముక్కోటి ఏకాదశి ధనుర్మాసం సమయా లలో ఇతర ముఖ్య పండుగలకు ఇక్కడ విశేషమైన పూజ కార్యక్ర మాలు నిర్వహించాబడుతాయి. వైష్ణవ - వైఖానస ఆగమ శాస్త్రాల ప్రకారం రోజువారీ ఆచారాలు నిర్వహించబడుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాలోనే కాక రెండు తెలుగు రాష్ట్రాలలో తప్పక దర్శించ వల్సిన పుణ్యక్షేత్రాలలో ఒకటి కోరుకొండ. కోరుకొండ కొండపై నుండి చూస్తే పరిసర ప్రాంతాల ప్రకృతి అందాలు దర్శనమి స్తాయి. పచ్చని పొలాలు, వాగులు వంకలు, చల్లని గాలులు ఆహ్లాద వాతా వరణం ఉంటుంది. ఈఆలయానికి ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటకంగా కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.



# ఉపరితల ద్రోణి ప్రభావం..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా పశ్చిమ విదర్భ, దాని పరిసర ప్రాంతాలలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం వరకు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపారు. దీని ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ ఎల్లుండి కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులు, వడగళ్ళతో పాటు గంటకు 30 నుండి 40 కి.మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం ఉంది. 19న తెలంగాణలోని నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లోని ఏకాంత ప్రదేశాల్లో ఉరుములు, మెరుపు లతో కూడిన వడగళ్లవాన పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంది. నగరంలో తేలికపాటి చినుకులు కురిసే అవకాశం ఉంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 35 డిగ్రీలు, 23 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగం తో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 33.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.3 డిగ్రీలుగా నమోదైంది. 71 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. జార్ఖండ్ నుంచి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి సగటున 0.9 కిలో మీటర్ల ఎత్తులో ద్రోణి వ్యాపించి ఉందని తెలిపారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగానే ఉంటుందని అమరావతి వాతావరణ అధికారులు తెలిపారు. ఉత్తర కోస్తాంధ్రలో తేలికపాటి వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలో ఎక్కువగా వాతావరణం పొడిగా ఉంటుందని చెప్పారు. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

# వైసిపి మేనిఫెస్టోపై కసరత్తు..

(మొదటిపేజీ తరువాయి)

యువత, విద్యార్థుల సంక్షేమానికే పెద్దపీట వేస్తారని వైసీపీ వర్గాలు తెలిపాయి. వైసీపీ మేనిఫెస్టో ప్రకటన కొద్దిగా వాయిదా పడింది. ఈనెల 20న మేనిఫెస్టో ప్రకటించాలని భావించినా ఎన్నికల షెడ్యూల్ విడుదలతో వైసీపీ వ్యూహం మార్చుకుంది. మేనిఫెస్టోపై కసరత్తు తుదిదశకు చేరుకుంది. వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమైన పార్టీ అధ్యక్షుడు జగన్ మేనిఫెస్టోతోపాటు ప్రచార రూట్‌మ్యాప్‌పై చర్చించారు. బూత్ కమిటీల ఎంపిక, పోల్ మేనేజ్‌మెంట్, ఎన్నికల వ్యూహాలపైనా ఫోకస్ చేశారు. వైసీపీ మేనిఫెస్టో రూపకల్పన ఇప్పటికే తుది దశకు చేరుకుందని సమాచారం. సిద్ధం సభల వేదికగా ప్రకటన ఉంటుందని ప్రచారం జరిగినా వాయిదాపడింది. త్వరలోనే పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా మేనిఫెస్టో ప్రకటన ఉంటుందని తెలుస్తోంది. గతంలో కంటే ప్రతి విషయంలోనూ అధిక లబ్ది కలిగించేలా మేనిఫెస్టో వుంటుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. గత ఎన్నికల ముందు నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలపై ఫోకస్ చేసిన వైసీపీ ఈసారి మేనిఫెస్టోలో నవరత్నాలకు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా ఉండొచ్చని తెలుస్తోంది. ఈసారి పేదలతో పాటు మధ్యతరగతి వర్గాలకు లబ్ది చేకూర్చే పథకాలతో మేనిఫెస్టో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే.. మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన హామీలు కూడా ఉంటాయని సమాచారం. జగన్ చెప్పాడంటే చేస్తాడనే నమ్మకం జనాల్లో ఉండటంతో వైసీపీ మేనిఫెస్టోపై రాష్ట్ర ప్రజల్లో ఆసక్తి ఏర్పడిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణ

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతలు అప్పగించారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. దీంతో గవర్నర్ పోస్ట్ ఖాళీ అయ్యింది. అ క్రమంలో తాత్కాలిక గవర్నర్‌గా ఝార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణకు పూర్తి స్థాయి గవర్నర్‌గా నియమించే వరకు తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ కొనసా గనున్నారు.

# కాంగ్రెస్‌లోకి వైసిపి ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాను కప్పి సాదరంగా షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. 2019 ఎన్నికల్లో గెలిచిన ఆర్థర్‌కు వైసిపి ఇటీవల టికెట్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ క్రమంలో ఆర్థర్ కాంగ్రెస్‌లోకి చేరారు. రానున్న ఎన్నికల్లో నందికొట్కూరు నుంచి హస్తం పార్టీ తరఫున ఆర్థర్ పోటీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఎన్నికల ముందు అధికార వైసీపీకి ఊహించని షాక్ తగిలింది. కర్నూలు జిల్లా నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే ఆర్థర్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం నాడు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో ఆర్థర్ హస్తం గూటికి చేరారు. కండువా కప్పిన షర్మిల పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. కాగా.. నందికొట్కూర్ నుంచి పోటీచేయడానికి వైసీపీ తరఫున ఆర్థర్‌కు టికెట్ దక్కలేదు. ఈయనకు హ్యాండిచ్చి దారా సుధీర్‌కు టికెట్ వైసీపీ ఇచ్చింది. ఆర్థర్ టికెట్ ఇవ్వొద్దని యువనేత బైరెడ్డి సిద్దార్థ్ రెడ్డి ఒకట్రెండు రోజులు తిష్టవేసి మరీ తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తికి టికెట్ ఇప్పించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. గత ఎన్నికల్లో ఆర్థర్ విజయం కోసం కృషి చేసిన బైరెడ్డి.. ఇప్పుడు రివర్స్ అయ్యారు.

# లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా..

(మొదటిపేజీ తరువాయి)

పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నా గెలుపు కోసం మాత్రమే పిఠాపురం నుంచి పోటీ చేయట్లేదు. గాజువాక, భీమవరంతో పాటు పిఠాపురం కూడా నాకు ముఖ్యమే. ఇక్కడి నుంచే పోటీ చేయాలని ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయి. నన్ను అసెంబ్లీకి పంపిస్తామనే హామీ చాలా మంది ఇచ్చారు. ఇకపై పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటా. ఇక్కడి నుంచే రాష్ట్ర భవిష్యత్తు మార్చేందుకు ప్రయత్నిస్తా. పిఠాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గం చేద్దాం. ఒక ఎమ్మెల్యే తలచుకుంటే ఎంత అభివృద్ధి చేయొచ్చో అంత చేసి చూపిస్తా. నియోజకవర్గంలో విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు పెంచుతాం. పిఠాపురంలో రైతును కన్నీరు పెట్టనివ్వను. కేంద్ర నాయకత్వం నన్ను ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయమని అడిగింది. కానీ, ఎమ్మెల్యేగా పోటీ చేయడమే నాకిష్టం. తొలుత రాష్ట్రం కోసం పనిచేసి తర్వాత దేశం కోసం చేద్దాం. 2009లో పిఠాపురం నుంచి ప్రజారాజ్యం తరఫున వంగా గీత గెలిచారు. ఆమె వైకాపాను వీడి జనసేనలోకి రావాలి. రూ. వందల కోట్లు ఖర్చు పెట్టి నన్ను ఓడించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.. పిఠాపురంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా. వ్యవస్థపై కోపంతో ఎవరూ నోటాకు ఓటు వేయొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన..

**అమరావతి, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** ఏపీలో ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదని మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమా ర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలమూరు మండలం జొన్నాడలో జాతీయ రహదారుని ఆనుకుని ఉన్న ప్రాంతంలో ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిల భారీ కటౌట్ తొలగించకపోవటంపై ఆయన మండిపడ్డారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... జొన్నాడలో చెక్ పోస్ట్‌కి సమీపంలో ఉన్న వైసీపీ భారీ కటౌట్‌ను అధికారులు ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా స్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న సంఘటనలను పౌర సంఘాలు ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా నిరసిస్తున్నారని.. ఇది సిగ్గుపడాల్సిన విషయమని చెప్పారు. రేషన్ వాహనాలపై ముఖ్యమంత్రి ఫొటోలు ఎక్కడ కూడా తొలగించట్లేదని ఫిర్యాదులు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నాయని చెప్పారు. ధ్రువీకరణ పత్రాల మీద ముఖ్యమంత్రి పేరు కొనసాగడం శోచనీయమన్నారు. పిల్లల స్కూల్ బ్యాగ్ మీద ముఖ్యమంత్రి ఫొటోలు ఉన్నాయని అన్నారు. పంట పొలాల్లో వేసే రాళ్లమీద కూడా ముఖ్యమంత్రి ఫొటోలు ఉన్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాష్ట్రంలో ఎన్నికల నియామావళి ఉల్లంఘన జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా అధికారులు స్వతంత్రంగా ధైర్యంగా ఎన్నికల నియమావళి అమలుచేయాలని చెప్పారు. ఇప్పటికైనా ఎన్నికల నియమావళిని అమలు చేయకపోతే అధికారులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని రమేష్ కుమార్ అన్నారు.

# ఢిల్లీ మద్యం కేసులో వందకోట్లు..

(మొదటిపేజీ తరువాయి)

దుయ్యబట్టింది. ఈ దర్యాప్తు సంస్థ భాజపా పొలిటికల్ వింగ్‌లా పనిచేస్తోందని మండిపడింది. 2021-22 దిల్లీ మద్యం విధాన రూపకల్పన, అమలు ద్వారా ప్రయోజనాలు పొందడానికి భారాస ఎమ్మెల్సీ కవిత, అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా తదితరులు కుట్ర పన్నారని ఈడీ తమ ప్రకటనలో వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు ప్రతిఫలంగా ఆ పార్టీ నేతలకు రూ.100 కోట్లు చెల్లించడంలో కవిత భాగస్వామి అయ్యారని పేర్కొంది. ఈ సందర్భంగా ఆప్ నేతలు మనీశ్ సిసోదియా, సంజయ్‌సింగ్ అరెస్టు విషయాన్ని ఇందులో ప్రస్తావించింది. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా స్పందించింది. 'గతంలోనూ ఈడీ ఇలాంటి అవాస్తవ ప్రకటనలు విడుదల చేసింది. ఈ కేసులో 500లకు పైగా సోదాలు జరిపినా.. వేల మంది సాక్ష్యులను విచారించినా దర్యాప్తు సంస్థకు అక్రమంగా ఉన్నట్లు నిరూపించేలా ఒక్క రూపాయి కూడా లభించలేదు. చిన్న సాక్ష్యాన్ని కూడా రికవరీ చేయలేదు. అందుకే విసుగెత్తిపోయి ఇలాంటి ఆరోపణలు చేస్తోంది. తాజాగా విడుదల చేసిన ప్రకటనలో ఒక్క కొత్త విషయం లేదు. ఇవన్నీ చూస్తుంటే కేసులో తటస్థ దర్యాప్తు విధానాన్ని వదిలేసి.. భాజపాకు పొలిటికల్ వింగ్‌లా ఈడీ పనిచేస్తున్నట్లు అనిపిస్తోంది.

# మహిళలకు అండగా ఉంటాం



(మొదటిపేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. తమిళనా డులోని సేలంలో బిజెపి నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ కాంగ్రెస్‌తోపాటు దాని మిత్రపక్షమైన తమిళనాడులోని అధికార డిఎంకె హిందువులకు చెందిన శక్తిని నాశనం చేయాలని చూస్తున్నాయని, అయితే చివరకు ఆ పార్టీలే నాశనమవుతాయని మండిపడ్డారు. కాంగ్రెస్, డిఎంకె నాణానికి రెండు ముఖాలుగా ఆయన అభివర్ణించారు. ఆ రెండు పార్టీలదీ అవినీతి, వారసత్వ రాజకీయాల చరితని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆదివారం ముంబైలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శక్తిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ వ్యాఖ్యలకు ప్రధాని దీటుగా స్పందిస్తూ తన దృష్టిలో ప్రతి తల్లి, కుమార్తె శక్తి రాపాలని, వారి భద్రత కోసం ప్రాణత్యాగానికైనా తాను సిద్ధని ప్రకటించారు. కాగా ఆదివారం తాను శక్తిపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్ సోమవారం వివరణ ఇచ్చారు. తాను మతపరమైన శక్తి గురించి మట్లాడలేదని, అధర్మం, అవినీతి, అస్యతాలకు చెందిన శక్తి గురించి మట్లాడానని ఆయన తెలిపారు. కాగా..సేలం సభలో మోడీ ప్రసంగిస్తూ ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఇతర పతాల గురించి ఎన్నడూ తప్పుగా మాట్లాడరని, కాని హిందూ మతాన్ని దూషించడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆరోపించారు. ఎన్నికల ప్రచారం మొదలైందని, ఇండియా కూటమి ముంబైలో నిర్వహించిన తన మొదటి సభలోనే తన దురుద్దేశాలను బయటపెట్టుకుందని మోడీ విమర్శించారు. మనం శక్తి అని పిలుపుచుకున్న విశ్వాసాన్ని నాశనం చేస్తామని ఇండియా కూటమి ప్రకటించిందని, హిందూత్వంలో శక్తి అంటే ఏమిటో తమిళనాడులోని ప్రతి ఒక్కరికి తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడులో శక్తి అంటే కంచి కామాక్షి అమ్మవారు, మదుర మీనాక్షి అమ్మవార్లతోపాటు శక్తి పీఠం, సమయపురం మారియమ్మన్ వంటి స్త్రీ రూపంలో ఉన్న దేవతామూర్తులని అర్థమని ప్రధాని చెప్పారు. అంతేగాక హిందూ మతంలో శక్తి అంటే మాతృ శక్తి, నారీ శక్తి అని కూడా అర్థమని ఆయన వివరించారు. జాతీయ కవి సుబ్రమణ్య భారతిని గుర్తు చేస్తూ భారత మాతను శక్తి స్వరూపిణిగా ఆయన పూజించారని, దేశ నారీ శక్తిని కూడా ఆరాధించారని ప్రధాని తెలిపారు. తాను కూడా శక్తి ఉపసాకుడినని మోడీ చెప్పారు. ఇ శక్తిని నాశనం చేస్తామని కాంగ్రెస్, డిఎంకెకు చెందిన కూటమి అంటోందని ఆయన ఆరోపించారు. అంతేగాక ఇండియా కూటమి నాయకులు కావాలనే పదేపదే హిందూ మతాన్ని అవమానిస్తుంటారని, బాగా ఆలోచించే వారు ఆ పని చేస్తుంటారని ప్రధాని దుయ్యబట్టారు. ఇతర మతాలు వేటినీ వారు దూషించరని, కాని హిందూ మతాన్ని తిట్టడానికి క్షణం కూడా ఆలస్యం చేయరని ఆయన చెప్పారు. అందుకే తమిళనాడు సంస్కృతితో ముడిపడిన సెంగోల్‌ను పార్లమెంట్‌లో ప్రతిష్టించడాన్ని వారు వ్యతిరేకించారని, ఆయన ఆరోపించారు. శక్తిని అంతం చేయాలనుకున్న వారు తామే నాశనమైపోయారని మన పురాణాలు చెబుతున్నాయని, తమిళనాడు ప్రజలు కూడా ఏప్రిల్ 19న శక్తి వ్యతిరేకులను అంతం చేయాలని పరోక్షంగారాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల తేదీని ప్రస్తావిస్తూ ప్రధాని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి జె జయలిత బతికున్న రోజుల్లో ఆమె పట్ల డిఎంకె ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. డిఎంకె నిజస్వరూపం ఇదేనని ఆయన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా డిఎంకె వ్యతిరేకించిందని ఆయన అన్నారు. ఈ కారణంగానే తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయని ప్రధాని చెప్పారు. మహిళా వ్యతిరేకి అయిన డిఎంకెను ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం నుంచి దూరం కాగానే దేశంలో 5జి స్థాయి కమ్యూనికేషన్ వచ్చిందని ఆయన చెప్పారు. అయితే డిఎంకె దృష్టిలో 5జి నిర్వచనం తమిళనాడులో ఒకే కుటుంబానికి చెందిన ఐదవ తరం పాలించడమేనని మోడీ విమర్శించారు. 2జి కుంభకోణానికి పాల్పడి డిఎంకె దేశానికి, తమిళనాడుకు అపఖ్యాతి తీసుకువచ్చిందని ఆయన అన్నారు. మోడీ తన ప్రసంగంలో 10 సంవత్సరాల క్రితం సేలం జిల్లాలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త ఆడిటి వి రమేష్‌ను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. 2013లో హత్యకు గురైన పార్టీ కార్యకర్త రమేష్‌ను తలచుకుని భావోద్వేగంతో ఆయన గొంతు మూగబోయింది. కొద్ది సేపటికి తేరుకున్న ఆయన పార్టీకి రమేష్ అందచేసిన సేవలను గుర్తు చేశారు. ఆడిటర్ రమేష్‌ను తాను మరవలేనని, దురదృష్టవశాత్తు రమేష్ మన మధ్యలో లేరని ఆయన చెప్పారు. పార్టీ కోసం రాత్రిపగలు కష్టపడ్డ రమేష్ మంచి వక్తని ఆయన తెలిపారు. హత్యకు గురైన రమేష్‌కు నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. మోడీ తన ప్రసంగంలో తమిళ భాషను కూడా కీర్తించారు. కాగా..సభ ప్రారంభానికి ముందు ఓపెన్ రూఫ్ టాపు వాహనంలో సభా వేదిక వద్దకు వచ్చిన ప్రధానికి 11 శక్త అమ్మవార్లు ప్రత్యేక స్వాగతం పలికారు. ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్య పక్షంలోని బహిష్కృత ఎఐఎడిఎంకె నాయకుడు ఓ పన్నీర్‌సెల్వన్, పిఎంకె వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్, ఎఎంఎంకె నాయకుడు టిటివి దినకరన్ తదితరులు ప్రధానికి స్వాగతం పలికారు.

# ఢిల్లీ కోర్టులో కవిత పిటిషన్

**న్యూఢిల్లీ,మార్చి 19 :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. ఈ క్రమంలో మా అమ్మను కలిసేందుకు అనుమతించండి అంటూ న్యాయస్థానాన్ని కవిత అభ్యర్థించారు. తల్లితో పాటు కుమారులను కలుసుకునేందుకు కూడా అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు రౌస్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. కవిత అభ్యర్థనకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. తల్లి శోభ, కుమారులు ఆదిత్య, ఆర్య.. సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత.. సోదరుడు ప్రశాంత్ రెడ్డిలను కలుసుకునేందుకు న్యాయస్థానాన్ని కవిత అనుమతి కోరారు. ఈ క్రమంలో తల్లీ, కుమారులు, కుటుంబసభ్యులను కలిసేందుకు కవితను న్యాయస్థానం అనుమతించింది.అయితే.. ఈడీ కస్టడీకి అనుమతించిన శనివారం రోజు భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావు, కజిన్ బ్రదర్స్ పి శ్రీధర్, ప్రణీత్ కుమార్, పీఏ శరత్ చంద్రలను కలుసుకునేందుకు కోర్టు అంగీకరించిన విషయం తెలిసిందే. కస్టడీలో ఉన్న ఏడు రోజుల్లో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల మధ్య బంధువులను కలుసుకునేందుకు కవితకు న్యాయ స్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఎక్కువ మందిని కలవడం వల్ల దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని కవిత తాజా పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో ముందుగా అనుమతించిన వారిలో కేటీఆర్ పేరుతో పాటు తల్లి, కుమారులు, సోదరీమణులు అఖిల, సౌమ్య, వినుత, సోదరుడు ప్రశాంత్ రెడ్డి కలిసేందుకు అనుమతించాలని కవిత తరపు న్యాయవాదులు తెలిపారు. దీంతో ఆ మేరకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఢిల్లీ మద్యం కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ కవిత సోమవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే అరెస్ట్ చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. గతంలో విచారణ సందర్భంగా సమన్లు జారీ చేయబోమని కోర్టుకు ఈడీ తరఫు న్యాయవాది చెప్పారని గుర్తు చేశారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, ఈడీపై తగిన చర్యలు తీసుకోవాలని న్యాయవాది ఆన్‌లైన్ పిటిషన్ దాఖలు చేశారు.

# బాబు బెయిల్ రద్దుపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

చెపుతోందని, తాము అధికారంలోకి వస్తే... అందరిపై చర్యలు తీసుకుంటామని బెదిరిస్తోందని ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన ఉద్దేశం ఏమిటని ప్రభుత్వ న్యాయవాదులను జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేయాలని కోరుతున్నట్లు ముకుల్‌రోహత్గి చెప్పారు. స్కిల్ కేసులో బెయిల్ మంజూరు తర్వాత... చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయని, నిందితుడి కుటుంబ సభ్యులు అధికారులను, దర్యాప్తు సంస్థను బెదిరిస్తున్నారన్న ముకుల్ రోహత్గి అన్నారు. వెంటనే బెయిల్ రద్దు చేయడానికి అనేక కారణాలు ఉన్నాయని, తక్షణం విచారణ చేపట్టాలని ముకుల్ రోహత్గి కోరారు.కాగా ప్రభుత్వం లేవనెత్తిన ప్రతి అంశానికి తాము సమాధానం ఇస్తామని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశిస్తూ.. తదుపరి విచారణ మూడు వారాల తరువాత చేపట్టనున్నట్లు ప్రకటించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలంటూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ మరోసారి సుప్రీంకోర్టు విచారణ జరుపనుంది. చంద్రబాబుకు బెయిల్ మంజూరులో తమ వాదనలు, ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందన్న అంశాన్ని కోర్టు పరిగణలోకి తీసుకోలేదని సీఐడీ ప్రధానంగా పిటిషన్‌లో పేర్కొంది. స్కిల్ కేసులో చంద్రబాబును ఏపీ సీఐడీ అరెస్ట్ చేయగా.. ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో 50 రోజులకు పైగా రిమాండ్‌లో ఉన్నారు.. ముందు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు.. ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే.. దీంతో. స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది.. ఆ పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం విచారణ జరిగింది. ఈ సందర్భంగా బెయిల్ రద్దుపై ఏప్రిల్ 16న పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంటి.. విచారణను వాయిదా వేసింది.

# 27 నుంచి జగన్ బస్సు యాత్ర

**అమరావతి, మార్చి 19 (ఆంధ్రపత్రిక):** ఈ నెల 27న ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బస్సు యాత్ర ప్రారంభం కానుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రూట్ మ్యాప్‌ను వైఎస్సార్‌సీపీ నేతలు మీడియా సమావేశంలో వివరించారు. సిద్ధం సభలు జరిగిన ప్రాంతాలు కాకుండా, మిగిలిన ప్రాంతాల్లో బస్సు యాత్ర జరుగుతుందన్నారు. సిద్ధం సభలో లక్షలాది మంది పాల్గొన్నారన్నారు. మేనిఫెస్టోలో 99 శాతం అమలు చేశామని, అదే విషయాన్ని ప్రజలకు చెప్పి ఓటు అడుగుతామని సజ్జల పేర్కొన్నారు. నాలుగు సిద్ధం సభలతో క్యాడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేశాం. ఈ ఐదేళ్లలో 20 ఏళ్ల అభివృద్ధిని చేసి చూపించాం. సిద్ధం సభలు జాతీయ స్థాయిలో పేరు పొందాయి. దీనికి కొనసాగింపుగా 'మేమంతా సిద్ధం' పేరుతో జగన్ బస్సు యాత్ర చేస్తారు. ఇడుపులపాయ నుండి ఈ బస్సుయాత్ర మొదలు పెడతారు. రాష్ట్రమంతటా ఉన్న కోట్లాది మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను కలుస్తారు. సిద్ధం సభలు జరిగిన జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలో బస్సుయాత్ర సాగుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు యాత్ర జరుగుతుంది. తరువాత మిగిలిన నియోజక వర్గాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు' అని సజ్జల పేర్కొన్నారు. సీఎంగా ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్ కష్టపడ్డారు. ప్రొద్దుటూరులో తొలి మేమంతా సిద్ధం సభ జరుగుతుంది. సీఎం జగన్ సభలకు ఊర్లకు ఊర్లే కదిలి వస్తాయి. అందరూ ఆశ్చర్యపడేలా సభలు ఉంటాయి. ఉదయం కొన్ని వర్గాలతో ఇంటరాక్షన్స్ ఉంటుంది. వారినుండి సలహాలు సూచనలు తీసుకుంటారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కనీసం రెండు అసెంబ్లీ నియోజకవర్గాలో యాత్ర ఉండేలా చూస్తున్నాం . తొలిరోజు ప్రొద్దుటూరులో సభ ఉంటుంది. రెండవ రోజు నంద్యాల, లేదా ఆళ్లగడ్డలో ఇంటరాక్షన్. నంద్యాలలో బహిరంగ సభ. 29న ఎమ్మిగనూరులో సభ ఉంటుందని సజ్జల వెల్లడించారు. సిద్ధం ప్రతిధ్వనికి కొనసాగింపుగా సీఎం జగన్ బస్సు యాత్ర ఉంటుందని అన్నారు.

# అధికారం పోయేముందు హత్యా రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలను అధినేత ఖండించారు. గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్య, నంద్యాలలో ఇమామ్ హుస్సేన్ హత్యలపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని అన్నారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. 'ప్రజాగళం' సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మూలయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నారని అన్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారని తెలిపారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకో వాలని టీడీపీ చీఫ్ డిమాండ్ చేశారు. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే అని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండ చూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారన్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల ముంగిట పెచ్చురిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

# మేనిఫెస్టోకు కాంగ్రెస్ ఆమోదం



(మొదటిపేజీ తరువాయి)

సైతం సాయంత్రం పాల్గొన్నారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువత, బలహీన వర్గాలే లక్ష్యంగా 'హిస్సేదారి న్యాయ్', 'కిసాన్ న్యాయ్', 'నారీ న్యాయ్', 'శ్రామిక్ న్యాయ్','యువ న్యాయ్' పేరిట హామీలను ప్రకటించిన విషయం తెలిసిందే.పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం, రైతులకు వడ్డీలేని రుణాలు, ప్రస్తుతం కేంద్రం అందిస్తున్న సాయం పెంపు, యువత కోసం 30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ లేక ప్రైవేట్ రంగంలో 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి డిప్లొమా లేక డిగ్రీ హోల్డర్‌కు అప్రెంటిస్ షిప్ శిక్షణకు రూ.లక్ష సాయం, 30 ఏళ్లలోపు యువత స్టార్టప్‌లకు నిధులు సమకూర్చడానికి రూ.5,000 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు, పేపర్ లీకేజీల నివారణకు ప్రత్యేక చట్టం, మహిళల కోసం నిరుపేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి రూ.లక్ష సాయం వంటి 25 హామీలపై చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు.

## సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

మేరకు తన వెబ్‌సైట్‌లో ఓ ప్రకటనలో తెలిపింది.'త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కారణంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష - 2024ను వాయిదా వేయాలని కమిషన్ నిర్ణయించింది. మే 26న కాకుండా జూన్ 16న పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. ఇది ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్ స్క్రీనింగ్ టెస్ట్‌కు కూడా వర్తిస్తుంది' అని పేర్కొంది.కాగా యూపీఎస్సీ-2024 నోటిఫికేషన్ ఫిబ్రవరి 14 విడుదలైంది. సివిల్ సర్వీసెస్ పరీక్ష దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటిగా పరిగణిస్తారు.

## 2026 నాటికి తొలి బుల్లెట్ రైలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అహ్మదాబాద్- ముంబయి హైస్పీడ్ రైలు ప్రాజెక్టు నిర్మాణం పొడవు 508 కిలోమీటర్లుగా ఉంది. 2028లో పూర్తిస్థాయి విస్తరణ పూర్తవుతుందని ఆయన అన్నారు. తద్వారా ఈ ప్రాజెక్టు మార్గంలోని పట్టణాలు, నగరాల రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. జపాన్ కు చెందిన షింకన్‌సెన్ టెక్నాలజీ సహాయంతో రూ. 1.10 లక్షల కోట్ల అంచనా వ్యయంతో బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేస్తున్నారు. 2026 నాటికి సేవలు ప్రారంభమవుతాయని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పారు. థానే నుంచి ముంబయి చేరుకోవడానికి ఈ మార్గం సముద్ర సొరంగం గుండా సాగుతుంది. ఈ మేరకు సముద్ర సొరంగం పనులు ప్రారంభమయ్యాయి. ముంబ యి, అహ్మదా బాద్ మధ్య మొదటి హై-స్పీడ్ రైలు కారిడార్ 320 కిమీ వేగంతో బుల్లెట్ రైళ్లను నడుపు తుందని కేంద్రం 2017లోనే ప్రకటించింది. రైల్వేల ద్వారా అధునాతన ప్రణాళికకు అన్ని స్థాయుల్లో కృషి, కమ్యూనికేషన్ అవసరమని రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే

# చట్టపర చర్యలు

- సమన్వయ శాఖల అధికారులతో కమాండ్ కంట్రోల్ రూం
- ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం
- ఇంకా ఎవరైనా ఉంటే వెంటనే ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ, మార్చి 19, (ఆంధ్రపత్రిక) :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఈ నెల 16న సాధారణ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలుచేయడం జరుగుతోందని.. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లు తదితరాలపై కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు, పోటీచేయనున్న అభ్యర్థులు తదితరులు నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎంసీసీ అమలుకు సంబంధించి 30 మంది ప్రత్యేక అధికారుల బృందాలు పనిచేస్తున్నాయన్నారు. 42 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని.. పబ్లిక్ స్థలాలు, ప్రైవేటు స్థలాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి అనాథరైజ్డ్ బ్యానర్లు, పోస్టర్లు, వాల్ రైటింగ్ తదితరాలను తొలగించడం, వైట్ వాష్ చేయడం, ముసుగులు వేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఎంసీసీ అమలు విషయంలో ఆర్‌వోలు, ఏఆర్‌వోలుకు స్పష్టమైన మార్గనిర్దేశనం చేయడం జరిగిందన్నారు. ఎంసీసీ ఉల్లంఘనలకు సంబంధించి ఐపీసీ సెక్షన్ 188, 171హెచ్, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం తదితరాల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు.

**స్వచ్ఛంగా ఓటర్ల జాబితా:**

సమష్టి భాగస్వామ్యంతో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పన జరిగిందని.. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం ఈ నెల 16వ తేదీవరకు వచ్చిన తొలగింపు, కరెక్షన్స్‌కు సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 26వ తేదీలోపు పరిష్కరించేందుకు అవకాశముందన్నారు. అదే విధంగా ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల కానున్నందున అప్పటి వరకు చేర్పులు, బదిలీలకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. అర్హులెవరైనా ఉంటే వెంటనే ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది మార్చి 16 నాటికి జిల్లాలో 16,83,000 మంది ఓటర్లు ఉన్నారని.. వీరిలో 37,760 మంది యువ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. 85 ప్లస్ ఓటర్లు 8,519 మంది, 14,838 మంది పీడబ్ల్యూడీ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఈపీ రేషియో 710, జెండర్ రేషియో 1,049గా ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్ తదితర విభాగాలతో 0866-2570051తో కలెక్టరేట్‌లో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం పనిచేస్తోందని.. అదే విధంగా 9154970454 వాట్సప్ నంబరు కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కంట్రోల్ రూం, 1950 కాల్ సెంటర్, ఎన్‌జీఎస్‌పీ, సీవిజిల్ తదితరాలకు వచ్చిన ఫిర్యాదులను నాణ్యంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, కేబుల్ నెట్‌వర్క్ తదితరాల్లో ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) నుంచి అనుమతి అవసరమని వివరించారు. ప్రింట్ మీడియాలో ప్రకటనలకు ముందస్తు అనుమతి అవసరం లేదని.. అయితే ఎన్నికల వ్యయ వివరాల నమోదుకు ఎంసీఎంసీకి వివరాలు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొంటూ పెయిడ్ న్యూస్‌పై గట్టి పర్యవేక్షణ ఉంటుందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

**రూ. 10 కోట్లకు పైగా విలువైన సీజర్లు: సీపీ కాంతిరాణా టాటా**

జిల్లాలో నిష్పక్షపాత, శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు పోలీసు శాఖ అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని సీపీ కాంతిరాణా టాటా అన్నారు. పోలీసు శాఖ ద్వార 2023, డిసెంబర్ 26 నుంచి 2024, మార్చి 18 వరకు 35,992 లీటర్ల మద్యం, 165.76 కిలోల గంజాయి, 33.97 కిలోల విలువైన లోహాలు, రూ. 4.19 కోట్ల నగదు తదితరాలను సీజ్ చేయడం జరిగిందని.. 2023, మార్చి 16 ఉంచి ఈ ఏడాది మార్చి 18 వరకు సెబ్ ద్వారా 37,841 లీటర్ల మద్యం, 5.5 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని.. సీజ్ చేసిన నగదు, మద్యం, విలువైన లోహాలు తదితరాల విలువ రాష్ట్రంలోనే అత్యధికంగా రూ. 10 కోట్లకు పైనే ఉందని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 443 ఆర్మ్స్‌కు గాను 361 డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 3,215 బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

వివిధ శాఖల సమన్వయంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. 12 అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని.. అదేవిధంగా గూడవల్లి, ఇబ్రంహీంపట్నం, వారధి తదితర చోట్ల కూడా చెక్‌పోస్టులు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లను సందర్శించడం జరిగిందని..ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాలుగు సీఆర్‌పీఎఫ్ బృందాలు ఇప్పటికే వచ్చాయని.. మరో బృందం రానుందని.. ఒక్కో బృందంలో 70-80 మంది ఉంటారని వివరించారు. రాత్రి సమయాల్లోనూ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ కాంతిరాణా టాటా తెలిపారు.

## తెదేపా ఎంపీ అభ్యర్థులపై

# కసరత్తు

తెదేపా అధినేత చంద్రబాబు



**అమరావతి మార్చి 19, (ఆంధ్రపత్రిక) :** తెదేపా ఎంపీ అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. మంగళ, బుధవారాల్లోపు కొంతమందిని ప్రకటించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పొత్తులో భాగంగా తెదేపాకు 144 ఎమ్మెల్యే స్థానాలు, 17 లోక్సభ సీట్లు కేటాయించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందే 128 మంది అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల్ని తెలుగుదేశం ప్రకటించిన విషయం తెలిసిందే. మరో 16 మంది పేర్లను వెల్లడించాల్సి ఉంది. లోక్సభ అభ్యర్థుల్లో ఒక్కరినీ ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు. 10 మందికి పైగా ఎంపీ అభ్యర్థులను చంద్రబాబు ఖరారు చేసినట్లు సమాచారం. మంగళవారం సాయంత్రమే వారి పేర్లు వెల్లడించే అవకాశమున్నట్లు తెదేపా వర్గాల ద్వారా తెలిసింది. ఎన్డీఏ కూటమికి లోక్సభలో 400ం స్థానాలు, ఏపీలో 160కి పైగా ఎమ్మెల్యే సీట్లు అనే నినాదం రాష్ట్రమంతటా ప్రతిధ్వనిస్తోందని చంద్రబాబు అన్నారు. ఇది నవశకం ఆవిర్భావానికి సంకేతంగా పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు దృఢమైన నమ్మకంతో ఉన్నారని చెప్పారు. ఏపీలో తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయం సాధించనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్ లో పోస్ట్ చేశారు.

# అభివృద్ధి చేస్తా

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



**మంగళగిరి, మార్చి 19, (ఆంధ్రపత్రిక) :** లోకేశ్ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. రాష్ట్రమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు.మంగళగిరి: వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించి.. రాష్ట్రమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ నియోజకవర్గంలో పేదరికం లేకుండా చేయడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. లోకేశ్ సమక్షంలో ఎర్రబాలెం, కురగల్లు, నిడమర్రు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తెదేపాలో చేరారు. 2018లో తాను ఓడిపోయినా.. నియోజకవర్గంలోనే ఉండి దాదాపు 29 కార్యక్రమాలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ సారి తనను బారీ మెజార్టీతో శాసనసభకు పంపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానన్నారు.

# ప్రతీ విషయంలోనూ పోటాపోటీ

## విపక్షాలకు ఊరటనిచ్చేలా ఓ కీలక నిర్ణయం




**అమరావతి మార్చి 19, (ఆంధ్రపత్రిక) :** ఏపీలో ఎన్నికల వేళ రాజకీయ పార్టీల మధ్య ప్రతీ విషయంలోనూ పోటాపోటీ వ్యవహారాలు నడుస్తున్నాయి. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో అన్ని పార్టీలకు ఎన్నికల్లో పోటీ, ప్రచారం, ఇతరత్రా అంశాల్లో సమాన అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సంఘం పదే పదే చెబుతోంది. అయినా చాలా సార్లు ఈ మాటలు అమలు కావడం లేదు. కానీ ఇవాళ ఏపీలో మాత్రం ఎన్నికల సంఘం ఓ కీలక అంశంలో మాత్రం విపక్షాలకు ఊరటనిచ్చేలా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, వాణిజ్య స్థలాల్లో రాజకీయ హోర్డింగ్ లను అనుమతించరాదని ఎన్నికల సంఘం నిర్ణయించింది. అయితే రోడ్ల పక్కనున్న హోర్డింగ్‌లను మాత్రం అన్ని రాజకీయ పార్టీలకు సమానంగా కేటాయించాలని ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటివరకూ అధికార పార్టీకి అనుకూలంగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పిస్తున్న మున్సిపల్, రెవెన్యూ అధికారులు, పోలీసులు ఇప్పుడు ఈసీ ఆదేశాలతో విపక్షాలకు కూడా తప్పనిసరిగా సమాన అవకాశం కల్పించాల్సి ఉంటుంది. ప్రస్తుతం జాతీయ, ప్రధాన రహదారుల ప్రక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిపదికన కేటాయించాలని సీఈవో ముకేష్ కుమార్ మీనా అధికారుల్ని ఆదేశించారు. కొత్త హోర్డింగులకు మాత్రం ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు తీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోనున్న నేపథ్యంలో రాజకీయ ప్రకటనలు, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్ల ప్రదర్శన విషయంలో జిల్లా ఎన్నికల అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు విరుద్దంగా ఎటు వంటి రాజకీయ ప్రచారాన్ని అనుమతించవద్దని సూచించారు. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్‌కు ఎటు వంటి అనుమతిలేదని, ఇప్పటికే ఉన్నవాటిని వెంటనే చెరిపేయాలన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు భవనాలపై ఇప్పటికే ఉన్న పెద్ద హోర్డింగులు, కటౌట్ల భద్రతను, నిర్మాణ స్థిరత్వాన్ని ఒక సారి పరిశీలించాలని, స్ట్రక్చర్ లో ఏమాత్రం దృడత్వం లేకపోయినా ప్రకటనలకు అనుమతించ వద్దన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుండి మద్యం, ఓటర్లను ప్రభావితం చేసే వస్తువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో శాశ్వత చెక్ పోస్టులు ఉన్న చోట వెబ్ కాస్టింగ్ ద్వారా నిఘా పెంచాలన్నారు. రాజయ పార్టీలు ఉద్యోగులకు, ఓటర్లకు నగదు, బహుమతులు వంటి తాయిలాల పంపిణీని తీవ్రంగా పరిగణించాలన్నారు. సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను నిర్ణీత సమయంలో వందశాతం పరిష్కరించాలని ఆదేశించారు.







విజయవాడలోని వించ్‌పేటలో మంగళవారం రంజాన్ సందర్భంగా ఓ మహిళ సేమియాను తయారుచేస్తున్న దృశ్యం

ఆంధ్రపత్రిక ఫొటోలు : సి.హెచ్.విజయభాస్కర్

# తగిన బుద్ధి చెప్తాం

## : మందకృష్ణ మాదిగ



**ఒంగోలు మార్చి 19, (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్లోని జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో మాదిగలకు సంక్షేమం లేకుండా చేసిందని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో మాదిగలకు సంక్షేమం లేకుండా చేసిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. ఈ ఎన్నికల్లో జగన్కు వ్యతిరేకంగా పోరాటం చేసి తగిన బుద్ధి చెప్తామన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని అంబేద్కర్ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. మాదిగల సంక్షేమం పట్ల సీఎంకు చిత్తశుద్ధి లేదని, ఇటీవల ప్రకటించిన పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల అభ్యర్థుల్లో కూడా మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు."జగన్ ప్రభుత్వంలో దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దయ్యాయి. గతంలో ఉన్న విదేశీ విద్య పదకానికి అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరు పెట్టడమేంటి? గత ప్రభుత్వం మాదిగ కులానికి ప్రాధాన్యమిచ్చింది. నరేంద్ర మోదీ కూడా మమ్మల్ని గుర్తించారు. అందుకే ఈ ఎన్నికల్లో తెదేపా-జనసేన-భాజపా కూటమికి మద్దతు ఇస్తాం. త్వరలో కూటమి అగ్ర నేతలను కలిసి మాట్లాడతా"అని మందకృష్ణ తెలిపారు.

## ఆ రెండు స్థానాల నుంచి

# పోటీ!



**అమరావతి మార్చి 19, (ఆంధ్రపత్రిక) :** నరేంద్ర మోదీ ప్రధాని పదవి చేపట్టాక దేశాన్ని అమ్మేశారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె ఏ పాల్ ధ్వజమెత్తారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల మేర అప్పులపాలు చేశారని విమర్శించారు. తాను శృంగవరపు కోటలో శాసన సభ్యుడిగా, విశాఖ పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసే యోచనలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. శృంగవరపు కోటలో బుధవారం పార్టీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు.

aPrinted and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com